POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
46
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

16 నవంబర్ 2017, 26 సఫర్ 1439 హి.ఖ, 16 నబువ్వత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**నేటి నుండి 25 సంవత్సరాల క్రితం దేశమంతట అనగా దాని నాలుగు భాగాలు పంజాబ్, భారతదేశము, అరబ్, సిరియా, కాబూల్, బుఖార వంటి ఇస్లామీయ దేశాలలో చేరుకొని ప్రాచుర్యం పొందిన బరహీన్-ఏ- అహ్మదియ్యలో ఈ ఈ భవిష్యవాణి గలదు. రబ్బి లా తజర్ని ఫరదన్ వ అంత ఖైరుల్ వారిసీన్. అనగా దేవుని దైవ వాణిలో నేను చేయవలసిన దుఆ గలదు. ఓ నా దేవుడా! ఇప్పుడు నేను ఒంటరిగా ఉన్నట్లు నన్ను ఒంటరిగా వదిలివేయకుము. నీ కన్న మంచి వారసులు ఎవరు ఉండగలరు?.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

91 వ నిదర్శనము: నేటి నుండి 25 సంవత్సరాల క్రితం దేశమంతట అనగా దాని నాలుగు భాగాలు పంజాబ్, భారతదేశము, అరబ్, సిరియా, కాబూల్, బుఖార వంటి ఇస్లామీయ దేశాలలో చేరుకొని ప్రాచుర్యం పొందిన బరహీన్-ఏ- అహ్మదియ్యలో ఈ ఈ భవిష్యవాణి గలదు. **రబ్బి లా తజర్ని ఫరదన్ వ అంత ఖైరుల్ వారిసీన్.** అనగా దేవుని దైవ వాణిలో నేను చేయవలసిన దుఆ గలదు. ఓ నా దేవుడా! ఇప్పుడు నేను ఒంటరిగా ఉన్నట్లు నన్ను ఒంటరిగా వదిలివేయకుము. నీ కన్న మంచి వారసులు ఎవరు ఉండగలరు?. అనగా నాకు ఇప్పుడు కుమారులు, తండ్రి, సోదరులు అందరు ఉన్నారు, కాని ఆధ్యాత్మిక పరంగా నేను ఒంటరి గానే ఉన్నాను. కావున ఆధ్యాత్మిక పరంగా నా వారసులుగా ఉండేవారి కోసం నేను నిన్ను అర్థిస్తున్నాను. ఈ దుఆ తరువాత కాలంలో ఏర్పాటు కాభోయే ఒక ఆధ్యాత్మికత గల వారి ఒక జమాఅత్‌ను నాకు అప్పటించుననే విషయంను గూర్చిన భవిష్యవాణి ఇది. వారు నా హస్తములపై ప్రాయశ్చిత్తము చేయుదురు. దేవుని అనుగ్రహము వలన ఈ భవిష్యవాణి కూడ ఎంతో వైభవముగా పూర్తి అయినది. పంజాబ్ మరియు భారతదేశములోని అనేక సంఖ్యలో గల స్వచ్చమైన మనస్సులు గలవారు నా హస్తములపై ప్రాయశ్చిత్తము చేసుకొనిరి. అదే విధముగా కాబూల్ రాజ్యమునకు చెందిన వారిలో కూడ అనేకులు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. కొన్ని వేల మంది నా హస్తములపై తాము చేసిన పాపములకు ప్రాయశ్చిత్తము చేసుకొనిరి. ఈ విషయం నాకు ఎంతగానో సంతోషం నిచ్చినది. అంతేగాకా కొన్ని వేల మంది బైఅత్ చేసిన తరువాత వారు ఎంతగా పరివర్తనం చెందారనగా, దేవుని హస్తము లేనిదే ఎవరు ఇంతగా పవిత్రులు కాలేరు. నేను ప్రమాణా పూర్తిగా తెల్పునదేమనగా, నా హస్తములపై బైఅత్ చేసిన వేల మంది సత్పుర్షులు, విధేయులు ఎంతగా పరివర్తనం చెందరనగా వారు ఒక్కొక్కరు నా నిదర్శనానికి ఒక్కొక్క సాక్షముగా కూడ ప్రవేశ పెట్టవచ్చును. వాస్తవమేమనగా వారి అంతరాత్మలో ముందు నుండే సత్పుర్షత్వం, సజ్జనత్వం దాగి ఉన్నవి. కాని వారు బైఅత్ చేయనంత వరకు అవి పూర్తిగా బహిర్గతము కాలేదు. మొత్తానికి దేవుని ఈ క్రియలతో తెలియన దేమనగా, ముందు నేను ఒంటరి వాడిని, నా వద్ద ఎలాంటి జమాఅత్ లేకుండెను. కాని నేడు నా వద్ద కొన్ని వేల మందితో కూడిన ఒక జమాఅత్ గలదు. ఈ విషయాన్ని వ్యతిరేకులు దాచిన కూడ దాగదు. అందుకే దేవుని భవిష్యవాణులలో దేవుని సహాయ సహకారములతో పాటు, అతని ప్రతేక అనుగ్రహము కూడ ఉండును. ఈ విషయంలో ఎవరు నన్ను అసత్యుడిని చేయును. అల్లాహ్ తాలా ఈ భవిష్యవాణి చేసినప్పుడు, దీనిని బరాహీనే అహ్మదియ్యలో ప్రచురించిన సమయంలో నేను ఒంటరిగానే ఉండేవాడిని. కేవలం అల్లాహ్ తాలా కాకుండా నాకు మరెవ్వరు మిత్రులు లేకుండిరి. నేను నా మిత్రులలో కూడ అవమానించబడినాను. ఎందుకనగా వారి మార్గలు వేరు, నా మార్గలు వేరు. ఆ కాలంలో నేను ఒంటరిగా, ఏకాంతంలో జీవితం గడిపే వాడినని ఖాదియాన్‌కు చెందిన హిందువులు కూడ సాక్ష్యమిచ్చుటకు వెనుకాడరు. ఇంత అభిమానం, అప్యాయత, అనురాగం గల వారు శిష్యులుగా లభించునని ఎలాంటి సూచనలు కూడ కనిపించలేదు. ఇప్పుడు చెప్పండి. ఈ భవిష్యవాణి అద్భుతమైనది కాదా?. మానవుడు కాలంపై ఆధిక్యతను కల్గి ఉన్నడా?. ఒక కల్గి ఉన్నచో గతంలో చోటు చేసుకున్న అందుకు తగిన కొన్ని పరిణామాలను సాక్ష్యముగా ప్రవేశపెట్టుము. **ఫఇన్ లం తఫ్ అలు, వలన్ తఫ్ అలు ఫత్తకున్నారల్లతి వ ఖూదు హ అన్నాను వల్ ఇజారతు ఉఇద్దత్ లిల్ కాఫిరీన్.**

92వ నిదర్శనం.: అమృతసర్‌లో అబ్దుల్ హఖ్ ఘజన్వితో చేసిన వాదోపవాధనలకు నేటి 11 సంవత్సరములు గడిచిపోయినవి. దానిని కూడ దేవుని నుండి ఒక సంకేతముగానే చెప్పుకోవచ్చును. అబ్దుల్ హఖ్ వాదోపవాధనలకు పదే పదే తొందరపడేవాడు. కాని అతనితో వాదోప వాదాలు చేయుటకు ఇంకా సమయం ఉందని భావించే వాడిని. ఎందుకనగా అతడు ఎవరి శిష్యరికంను అనుసరించెను వారు నా దృష్టిలో ఒక సత్పుర్షుడు. అనగా క్రి॥ శే॥ మౌల్వీ అబ్దుల్లాహ్ ఘజన్వి గారు. ఒకవేళ వారు నా కాలం వరకు జీవించి ఉన్నచో వారు తప్పకండా నన్ను , నా ప్రకటణను స్వీకరించేవారు. ఏ మాత్రం తిరస్కరించేవారు కాదు. కాని ఆ సజ్జనుడు నేను వాగ్ధానం చేయడానికి ముందే మరణించెను. అంతేగాకా సిద్ధాంతంలో ఏదేని పొరపాటు ఉన్నచో దానికి శిక్ష పడదు. ఎందుకనగా పొరపాటు క్షమించబడును. శిక్ష అనేది ప్రకటణ, వాదోపవాదనల తరువాత నిర్ణయించ బడుతుంది. కాని వారు నిష్పాపరులు, సన్మార్గులని తెల్పుటలో ఎలాంటి అనుమానంనకు తావు లేదు. అంతేగాకా వారు మంచి, చెడుల పూర్తి అవగాహనను కల్గి ఉన్నారు. స్వచ్ఛమైన దాసులలో ఒకరని వారిని గేర్చి చెప్పవచ్చును. వారు మరణించిన తరువాత ఒక రోజు నేను ఒక స్వప్నంను చూశాను. నా చేతిలో ఖడ్గపు పట్టు ఉండగా, దాని కొన ఆకాశపు అంచులో ఉండెను. నేను ఆ ఖడ్గముతో యమన్ మరియు యసార్ దేశాలలో యుద్ధం చేయుచున్నాను. ప్రతి ఖడ్గపు దెబ్బతో కొన్ని వేల మంది వ్యతిరేకులు మరణించేవారు. అప్పుడు నేను ఈ స్వప్నంనకు అర్థం చెప్పాను. అందుకు వారు ఈ ఖడ్గం విజయాన్ని చేకూర్చు ఖడ్గమని సమాధానం ఇచ్చిరి. ఇది ఎంతటి విజయోత్సహం అనగా భూమండలం నుండి ఆకాశం వరకు చేరునది. దీనిని ఎవరు అడ్డుకోలేరని తెల్పిరి.

(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 248)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (మొదటి భాగం)

## వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**
(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

అల్లాహ్ తాలా మానవున్ని ఈ ప్రపంచములో కేవలం తన దాసునిగా జీవితం కొనసాగిస్తూ , తన అనుగ్రహములను పొందు మార్గములను అనుచరించుటకే పుట్టించెను. తద్వారా మానవుడు ఈ ఆచరణాత్మక లోకం నుండి ఫలితములు అందించబడు లోకమునకు వెళ్లినప్పుడు తన జీవిత లక్ష్యంలో ఉత్తీర్ణుడై దైవానుగ్రహపు శాశ్వతమైన స్వర్గపు తోటలో ప్రవేశించును. ఈ వైభవోపేతమైన సాధన కోసం అల్లాహ్ తాలా మానవునికి కల్పించిన సువర్ణవకాశాలలో ఒక అవకాశం దైవ మార్గములో ఖర్చు చేయడం. అనగా అల్లాహ్ ప్రీతిని పొందుటకై స్వచ్ఛమైన మనస్సుతో ఖర్చు చేయడం. ఈ వ్యాసంలో ఈ అంశానికి చెందిన కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

**పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు:**

విశ్వాసుల సన్మార్గం, మార్గదర్శకం కోసం అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ రూపంలో ఒక సంపూర్ణ ధర్మ శాస్త్రమును అవతరింపజెసెను. ఆ ధర్మ శాస్త్రమునకు **హుదన్ ల్లిన్నాస్** అని, ప్రత్యేకించి **హుదన్ లిల్ ముత్తఖీన్** అని నామకరణము కూడ చేశాడు. అందులో మానవుడు తన జీవిత లక్ష్యమును సాధించుటకు కావలసిన అవసరాలకు చెందిన అంశాలన్నింటిని ఎంతో స్పష్టముగా వివరించాడు. ఆ అంశాలలో ఒక ప్రముఖమైన అంశంగా దైవ మార్గంలో తన సంపధను ఖర్చు చేయుటను చెప్పుకోవచ్చును. ఎంతో ప్రోద్భలముతో, ఎంతో విశ్లేషనలతో పవిత్ర ఖుర్ఆన్‌లో బోధించిన విధానమును చూసినచో దైవ మార్గంలో ఖర్చు అంశంకు ఎంత ప్రాముఖ్యత ఉన్నదో మనకు అర్థమవుతుంది. అంతేగాకుండా ఆ మార్గంను అనుసరించినప్పుడే మానవుని జీవిత లక్ష్యం నెరవేరుతుందనే విషయం కూడ అర్థమవుతంది.

పవిత్ర ఖుర్ఆన్ పారయణం ప్రారంభించాగానే బఖర అధ్యాయపు ప్రారంభపు ఈ సూక్తి మన శ్రద్దను తనవైపు త్రిప్పుకొంటుంది. అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను:

**"జాలికల్ కితాబు లా రైబ ఫీహీ, హుదల్లిల్ ముత్తకీన్ "**
**(బఖర:3)**

అనగా ఈ పవిత్ర ఖుర్ఆన్ ఒక సమగ్ర మరియు సంశయము లేని ఎంతో వైభవోపేతమైన వాగ్దాత గ్రంథము. మరియు ధర్మ నిష్టాపరులకు ఇది మార్గదర్శకము. ఇక్కడ తలెత్తు సందేహం ఏమిటనగా, విశ్వాసులనగా ఎవరు?. మానవుడు విశ్వాసిగా ఎలా మారగలడు?. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను.

'' **అల్లజీన యుూమినూన బిల్ ఘైబి వ యుఖీమూనస్వలాత వ మిమ్మ రజక్‌నాహుం యున్ఫికూన్** ''
**(బఖర:4)**

విశ్వాసులనగా, కంటికి కనబడని దానిని విశ్వసించి ప్రార్థనలు సల్పువారు, మేమిచ్చిన దానిలో నుండి ఖర్చు చేయువారు.

ఈ సూక్తిలో ధర్మనిష్టాపరులకు అనగా వాస్తవముగా సఫలీకృతలు అగువారికి చెందిన రెండు ప్రాథమిక గుర్తులను తెలియజేయడమైనది. ఈ గుర్తుల ద్వారనే వారిని త్వరగా గుర్తుపట్టగలము. చివరికి మానవుడు ఈ మార్గాలను అనుసరించే తన జీవిత లక్ష్యమును, దేవుని ప్రీతిని, సామిప్యంను పొందగలడు.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ధర్మ నిష్టాపరతను అనుసరించు, ధర్మనిష్టావరతను అనుసరించని వ్యక్తికి చెందిన చిహ్నామును తెలుపడమైనది. ధర్మ నిష్టాపరుడు తన జీవితపు క్షణక్షణంను సమర్పించుకొను విధముగా తన జీవితమును జీవిస్తాడు. అంతేగాకా అతడు పొందినదంతయు కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము కరుణల వలనే సాధించాననే అవగాహనను కూడ కల్గి ఉంటాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ నగ్న సత్యాన్ని ఎంతో అద్భుతముగా తెలియపర్చారు:

**అన్ని నీవు అనుగ్రహించినవే, ఇంటి నుండి నేనేమి తీసుకరాలేదు.**

ఆ అధికారిపై పూర్తి నమ్మకం కల్గిన తరువాతనే ఒక విశ్వాసుని జీవితము మంతయు ఈ విధముగా కొనసాగును. అనగా అతడు తన ప్రతి వస్తువును దైవానుగ్రహముగానే భావించి ఎంతో సంతోషంతో, నమ్మకంతో, స్వచ్ఛతతో, విశ్వాసంతో దేవుని మార్గంలో ఖర్చు చేయును, చేస్తూనే ఉండును. తన ధనము, ప్రాణము, గౌరవము, మానమును, తన దైవ శక్తి యుక్తులనుఅతని మార్గములో అర్పిస్తూనే ఉంటాడు. అతని మార్గంలో సర్వం సమర్పించిన తరువాత అతని అంతర్మధనం నుండి ఈ శబ్ధం వినిపించును.

**ప్రాణమును అర్పించెను, అది కూడ అతను ఇచ్చినదే**
**వాస్తవమేమనగా దాని హక్కు నెరవేరలేదు.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయంను ఎంతో వివేక దృష్టితో ఈ విధముగా తెల్పిరి:

**దేవున్ని ఆ ప్రజలే ప్రేమిస్తారు,**
**ఎవరు తమ సర్వస్వమును అతనిపై అర్పించెదరో.**
**ఉంటారు రాత్రింభవళ్ళు ఆ భావనల చింతనలోనే,**
**ఆ అధ్వితీయుడు ఎప్పుడు ప్రీతిని చూపునని.**
**సమర్పించిరి అతనికి, ధనము, ప్రాణమును పదే పదే,**
**అయినా కూడ భయం వారి గుండెలలోనే ఉన్నది.**

ధార్మిక అవసరాల కోసం తమ ధనమును ఖర్చు చేయు అంశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో విరివిగా ప్రస్తావించడం జరిగినది. అల్లాహ్ తలా ఈ విషయంలో పదే పదే ప్రోద్భల్యం చూపించాడు. సర్వజ్ఞుడైన మీ దైవం మీరు చేయు ధన త్యాగాలను వీక్షించును, గ్రహించును. అంతేగాకా అతడు వారి సత్కర్మలకు ఫలములను లెక్కగట్టి కాకుండా అసంఖ్యాకముగా, అతడు కోరిన వారికి అనంతముగా అనుగ్రహిస్తూనే ఉంటాడు.

అల్లాహ్ తాలా దైవ మార్గంలో ఖర్చు చేయు విషయమును దైవ మార్గములో పోరాడు అంశంతో సమానముగా పోల్చాడు. పైగా దీనిని ఒక వ్యాపార దృక్పథంగా వర్ణించాడు. **(రాబోవు సంచికలో)**

### 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

# జుమా ప్రసంగము

పాకిస్తాన్‌లో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు, ధర్మ పండితులు తమ కోపమును ఏదో ఒక రకంగా అహ్మదీయులపై ప్రదర్శిస్తూనే ఉంటారు. జాతిని తమకు అనుకూలంగా మార్చుకొనుటకు, ఖ్యాతి గడించుటకు వారి దృష్టిలో ఇది అన్నిటి కంటే సులభమైన మార్గము. ముస్లిముల మనోభావాలను రెచ్చగొట్టుటకు అన్నిటి కంటే సులభమైన ఆయుధముగా ఖత్మె నబువ్వత్ అంశంను ఎంచుకొందురు.

పతి ఒక్కరికి రాజకీయ లక్ష్యము గలదు. ప్రతి ఒక్కరు తమ తమ ప్రయోజనములను చూసుకుంటున్నారు. వాటితో అహ్మదీయులకు ఎలాంటి సంబంధము లేకున్నను ఆ ప్రయోజనాలను అహ్మదీయులకు అంటగట్టుటకు ప్రయత్నిస్తున్నారు. ఎందుకనగా ఇది చాలా సులభమైన మార్గం. పార్లమెంట్ సభ్యులు, సభ్యులేతరులు అందరు అహ్మదీయులకు వ్యతిరేకముగా అధిక ప్రసంగాలు చేస్తుంటారు.

పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించక పోవడం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి ప్రవక్త అని విశ్వసించకపోవడం ఎలా సాధ్యమగును?. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణులు పవిత్ర ఖుర్‌ఆన్‌ను దైవ గ్రంథమని తెలుపుచున్నవి. ఆ గ్రంథమే చెలిమలన్నింటికి మూలమని, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని కూడ తెలుపుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్ గురించి వారి ఒక ఆకాశవాణి ఇట్లు గలదు. اَلْخَيْرُ كُلُّهٗ فِى الْقُرْاٰنِ అనగా సర్వ శ్రేష్టతలన్నియు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవు.

రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియీన్‌గా నమ్మడం లేదని నా పై, నా జమాఅత్‌పై ఆరోపణ చేయుచున్నారు. ఇది మాపై అతి పెద్ద ఆరోపణ అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. మేము విజ్ఞానముతో, అవగాహనతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్మిన, విశ్వసించిన దానిలో లక్షవ వంతు కూడ ఇతరులు విశ్వసించరు. వారికా స్థాయి కూడ లేదు. ఖాతముల్ అన్బియాలో గల వాస్తవము, గుప్తమును వారు అర్థము చేసుకోలేరు. వారు తమ తాత ముత్తాతలతో ఒక పదము మాత్రమే విన్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మె నబువ్వత్ అంటే ఏమిటో వారికి తెలియదు.

మేము ముసల్మానులము, మేము దేవుని గ్రంథమును విశ్వసిస్తాము. అంతేగాకా మా ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రవక్త, అతని సందేశహరుడని, వారు (స) ఎంతో శ్రేష్టమైన ధర్మమును స్థాపించినారని కూడ విశ్వసిస్తాము. అంతేగాకా వారు (స) ఖాతముల్ అన్బియా అని, వారి తరువాత కేవలం వారి శిష్యరికంలో వారి(స) నుండి శిక్షణ పొందిన వారు మరియు వారు చేసిన భవిష్యవాణులకు అనుసరించి కాకుండా మరెవరు కూడ ప్రవక్తలుగా అవతరించరని కూడ విశ్వసించెదము.

కేవలం అహ్మదీయులే **హుబ్బుల్ వతని మినల్ ఈమాని** అనే హదీస్‌పై పూర్తి విశ్వాసాన్ని కల్గి ఉన్నారు. దీనిని ఆచరణ రూపంలో చూపుతూ , తమ ధన , మాన ప్రాణాలను కూడ త్యాగం చేస్తున్నారు. రాజకీయ వ్యాపారాలను మెరిపించుకోవడం కోసం వీరు ప్రయత్నాలు చేయడం లేదు. మాకు రాజకియాలతో ఎలాంటి సంబంధం లేదు. ధర్మము కోసం ప్రాణాలు అర్పించేవారము. అంతేగాని ధర్మము పేరుతో రాజకియాలు చేసేవారము, రక్తపాతం చిందించే వారము ఏ మాత్రం కాదు. మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్పూర్తిగా ఖాతమున్నభియీన్ అని విశ్వసించెదము. వారి గౌరవం కొరకు ఏలాంటి త్యాగానికైన సిద్ధముగానే ఉన్నాము. ఇక ముందు కూడ సిద్ధముగానే ఉంటాము. ఇన్షా అల్లాహ్.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 అక్టోబర్ 2017 (13 ఇఖా 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

مَا كَانَ مُحَمَّدٌ اَبَا اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمًا

అనగా ముహమ్మద్ మీ వలె నున్న పురుషులలో ఎవరికి తండ్రి కాడు. అతడు అల్లాహ్ ప్రవక్త. సందేశహరులందరిని ధృవపరచునట్టి వాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు. (అహ్‌జాబ్:41)

పాకిస్తాన్‌లో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు, ధర్మ పండితులు తమ కోపమును ఏదో ఒక రకంగా అహ్మదీయులపై ప్రదర్శిస్తూనే ఉంటారు. జాతిని తమకు అనుకూలంగా మార్చుకొనుటకు, ఖ్యాతి గడించుటకు వారి దృష్టిలో ఇది అన్నిటి కంటే సులభమైన మార్గము. ముస్లిముల మనోభావాలను రెచ్చగొట్టుటకు అన్నిటి కంటే సులభమైన ఆయుధముగా ఖత్మె నబువ్వత్ అంశంను ఎంచుకొందురు. ఒక రాజకీయ పార్టీ పేరు ప్రతిష్టలు దిగజారుచున్న సమయములో, ఒక రాజకీయ నాయకుని పట్ల ప్రజల అభిమానము తగ్గుచున్న సమయములో, నామమాత్రపు ధార్మిక వర్గాల వారు రాజకీయ పేరు ప్రతిష్టలు పొందదలచిన సమయములో, ఇతర రాజకీయ పార్టీలను లేదా రాజకీయ నాయకులను అపనిందకు గురి చేయదలచినచో అహ్మదియ్యత్‌తో వారిని జోడిస్తూ, నేటి ప్రభుత్వాలు విదేశి శక్తులకు తలొగ్గి అహ్మదీయులను ముస్లిములుగా గుర్తిస్తున్నారు, దీని వలన ఖత్మే నభువ్వత్‌కు నష్టం వాటిల్లుతుంది, కావున మేము ప్రవక్తృత్వమునకు నష్టము వాటిల్లకుండా చూస్తామని, ఇటువంటి దౌర్జన్యము జరగనివ్వమని వారు ఇస్లాం పట్ల బాధను వ్యక్తపరుస్తూ మొసలి కన్నీరు కారుస్తుంటారు. కాని ఆ నామమ మాత్రపు ధార్మిక పండితుల దృష్టిలో అహ్మదీయులు ఖత్మేనభువ్వత్ విశ్వసించరని భావిస్తుంటారు. వారి దృష్టిలో అహ్మదీయులను ముస్లింలుగా భావించినచో దౌర్జన్యమగును. అందుకని మరల వారు ఈ దౌర్జన్యాని అంతమొందించుటకు అవసరమైనచో మా ప్రాణాలను కూడ అర్పించెదమని ప్రగల్బాలు పలుకుతుంటారు. ఫలితముగా ఇతర ప్లారమెంట్ సభ్యులు, లేదా అధికార పార్టి నాయకులు, లేదా తమ పార్టిని భళోపేతం చేసుకోవడానికి ప్రయత్నించేవారు పార్లమెంట్ సభలో నిలబడి అహ్మదీయులను ముసల్మానులుగా ఎలా గుర్తించగలరు?, అలా జరగడానికి వీలు లేదు. వారు పాకిస్తాన్‌లో జీవిస్తున్నందున పాకిస్తాన్ చట్టం ప్రకారం కేవలం అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన హక్కులు మాత్రమే వారికి వర్తిస్తాయని వాదిస్తుంటారు. అల్పసంఖ్యాక వర్గాలకు ఉన్న హక్కులు ఏమిటి?. అవి కూడ కేవలం నినాధాలు చేయడం, కాని వీరు వాటిని కూడ హరించివేయాలని చూస్తుంటారు. ప్రతి ఒక్కరికి రాజకీయ లక్ష్యము గలదు. ప్రతి ఒక్కరు తమ తమ ప్రయోజనములను చూసుకుంటున్నారు. వాటితో అహ్మదీయులకు ఎలాంటి సంబంధము లేకున్నను ఆ ప్రయోజనాలను అహ్మదీయులకు అంటగట్టుటకు

ప్రయత్నిస్తున్నారు. ఎందుకనగా ఇది చాలా సులభమైన మార్గం. పార్లమెంట్ సభ్యులు, సభ్యులేతరులు అందరు అహ్మదీయులకు వ్యతిరేకముగా అధిక ప్రసంగాలు చేస్తుంటారు.

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో గత కొన్ని రోజుల క్రితం తమ స్వార్థముల కొరకు ఒక చట్టములో కొన్ని పదములను మార్చుటకు జరిగిన విషయములో ఇదే జరిగినది. ఈ విషయమై పాకిస్తాన్‌లో పెద్ద చర్చయే జరిగింది. మీడియా వలన ఈ వ్యవహారమంతయు ప్రపంచము ముందుకు వచ్చినది. అందుకే విషయంను గూర్చి అంతగా వివరించ వలసిన అవసరం ఏమి లేదు.

అసెంబ్లీలో మమ్ములను ముస్లిములుగా గుర్తించుటకు చట్టాన్ని సవరించుటకు ప్రయత్నించాలని విదేశీ శక్తులను మేమెన్నడు కోరలేదు. ఈ విషయంపై పాకిస్తాన్ ప్రభుత్వముతో కూడ ఎన్నడు యాచించలేదు. మేము ముస్లిములమని గుర్తింపబడు ఎలాంటి ధృవపత్రము మాకు మరే ఇతర అసెంబ్లీ లేదా ప్రభుత్వాల నుండి అవసరం లేదు. మేము ముసల్మానులము అయినందున మమ్ములను మేము ముసల్మానులమనే ప్రచారం చేసుకుందుము. మమ్ములను అల్లాహ్ తఆలా అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులుగా పిలిచెను. మేము కలిమా **లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదర్రసూలుల్లాహ్** చదవుతాము. మేము ఇస్లాం ప్రాథమిక సూత్రాలను, ప్రాథమిక విశ్వాస సూత్రాలను విశ్వసించుతాము. మేము పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించెదము. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెలిపినట్లు, నేనిప్పుడే పఠించిన విధముగా మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వలసల్లం ను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించుతాము. మేము పూర్తి వివేకంతో హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్ముతాము. ఈ విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ పదే పదే వివరించారు. అంతేగాకా ఖత్మెనభువ్వత్‌ను నిరాకరించు వారిని మేము అధార్మికులని, ఇస్లాం ధర్మము నుండి వెలివేయబడిన వారిని పేర్కొందుము. వారు అహ్మదీయులు కాదు, ముసల్మానులు అంతకన్న కాదని వారు (అ) అనేక చోట్ల ఈ విషయాన్ని వారు వెల్లడించారు. మేము ఖత్మె నబువ్వత్‌ను నిరాకరించుతామను ఆరోపణ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్మమని మాపై చేయు ఆరోపణ చాలా నీచమైనది. హేయమైనది. ఈ విషయంలో మాపై కుట్రలు చేయుచున్నారు. ఈ ఆరోపణలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన రోజు నుండి వారి (అ) పై, వారి జమాఅత్ పై చేయుచున్నారు. అంతేగాకా వారి ప్రయోజనాలను నెరవేర్చుకొను విషయంలో అప్పుడప్పుడు ప్రజలలో ఈ అంశంను లేవనెత్తి ప్రజలను రెచ్చగొడుచున్నారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ హుస్సాని (ర) ఒక సందర్భములో తమ జుమ ప్రసంగంలో ఈ విధముగా తెలియజేసిరి. వారు చేసిన ఆరోపణలు అసత్యమని మనము వాదిస్తూ, పవిత్ర ఖుర్‌ఆన్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని పేర్కొన్నది, మేము పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసిస్తాము, నమ్ముతాము, పఠిస్తాము అలాంటప్పుడు మేము ఎలా ఖత్మెనభువ్వత్‌ను నిరాకరించిన వారమగుదుమని ప్రశ్నించినప్పుడు అహ్మదీయేతర ఉలమాలు సమాధానం ఇవ్వకుండా నవూజ్‌బిల్లాహ్ అహ్మదీయులు పవిత్ర ఖుర్‌ఆన్‌నే విశ్వసించరు, వారు మిర్జా గారు దైవవాణులని తెల్పిన వాటికే పవిత్ర ఖుర్‌ఆన్ కన్న అధిక ప్రాముఖ్యతను ఇచ్చెదరని ఆరోపణలు చేస్తుంటారు. పైగా వారు ఆరోపణలను సామాన్య ముసల్మానులలో కూడ వ్యాపింపజేశారు. పరస్పర సంబంధాల వలన, మీడియా వలన ఇతర దేశాల ముస్లింలు పాకిస్తాన్‌కు చెందిన మౌల్వీల ప్రభావానికి లోనై వారు కూడ ఈ విధముగా ఆరోపించడం ప్రారంభిస్తున్నారు.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ జుమా ప్రసంగం 4 నవంబర్ 1955, సంపుటి 36, పుట 222-223)

కావున ఈ విషయంలో ఎంతో మంది అరబ్బులు వాస్తవాన్ని గ్రహించి బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప వారు ఎన్నో వాస్తవాలను, అనగా అహ్మదియ్యత్ యొక్క వాస్తవమేమిటని మేము మా మౌల్వీలను ప్రశ్నించగా అహ్మదీయులు పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించరు, వారి ఖుర్‌ఆన్ వేరుగా ఉంటుంది. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చివరి ప్రవక్తయని విశ్వసించరు. మిర్జా గారిని చివరి ప్రవక్తగా విశ్వసించెదరు. వారు హజ్ యాత్ర చేయరు. వారి హజ్ యాత్ర భిన్నముగా ఉండును. వారి ఖిబ్లా వేరుగా ఉండును. ఖాన కాబా వైపు ముఖం త్రిప్పి వారు నమాజ్ సల్పరని సమాధానం ఇచ్చెవారు. కాని మేము అన్వేషించిన తరువాత మా మౌల్వీలు తెల్పినదంతయు అసత్యమని మాకు తెలిసిందని తమ అభిప్రాయాలను వెల్లడించేవారు. ఈ అహ్మదీయేతర మౌల్వీల అసత్య కథనాల వలనే, అహ్మదీయులపై చేయుచున్న అసత్య ఆరోపణల వలన అనేకులు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును పొందుతున్నారు. ఈ మౌల్వీలు జమాఅత్‌ను గూర్చి అసత్య ప్రచారాలు చేస్తు ఒక రకముగా జమాఅత్ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చును.

పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించక పోవడం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి ప్రవక్త అని విశ్వసించకపోవడం ఎలా సాధ్యమగును?. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణులు పవిత్ర ఖుర్‌ఆన్‌ను దైవ గ్రంథమని తెలుపుచున్నవి. ఆ గ్రంథమే చెలిమలన్నింటికి మూలమని, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని కూడ తెలుపుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్ గురించి వారి ఒక ఆకాశవాణి ఇట్లు గలదు. اَلْخَیْرُ كُلُّهٗ فِی الْقُرْاٰنِ అనగా సర్వ శ్రేష్టతలన్నియు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవు. వారింకా ఇట్లు తెలిపిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను గౌరవించిన వారు ఆకాశములో గౌరవము పొందెదరు.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13)

నా ఆకాశవాణీలను గౌరవించుమని ఎక్కడ చెప్పలేదు. వారి ఆకాశవాణీలు పవిత్ర ఖుర్‌ఆన్‌ను బలపరచును. వాటికి విడిగా ప్రత్యేక స్థాయి ఏమియును లేదు. వేలును అన్వేషించదలచినా, మార్గదర్శనము అన్వేషించదలచినా, సమాజములోని సమస్యల గురించి మార్గదర్శనము పొందదలచినా మేము పవిత్ర ఖుర్‌ఆన్ నుండే తీసుకొనెదము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక ఆకాశవాణీలు ఈ విషయాన్ని స్పష్టముగా తెలియ పరుస్తున్నాయి. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అని తెలుపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక రచనలు చేసిరి. ఖాతమున్నబియ్యీన్ అను పదము యున్న మరో దైవవాణి ఇట్లు గలదు. صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّاٰلِ مُحَمَّدٍ سَیِّدِ وُلْدِ اٰدَمَ وَخَاتَمِ النَّبِیِّیْنَ

అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఆదమ్ కుమారుల నాయకుడు, ఖాతముల్ అన్బియా ముహమ్మద్ కుటుంబముపై శాంతి సందేశములు పంపుము.

(బరాహీనే అహ్మదియ్య భాగం 4, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 597, అనుబంధము)

ఈ దైవవాణి వివిధ సందర్భములలో రెండు మూడు సార్లు అవతరించినది. మరో దైవవాణి ఇట్లు గలదు. كل بركة من محمد صلى الله عليه وسلم అనగా ప్రతి శుభము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతోనే ముడిబడి ఉన్నది.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 73).

మరల వారు తమ పుస్తకము **తజల్లియాతె ఇలాహియ్యలో** ఇట్లు వ్రాసిరి. " నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో జన్మించక పోయినచో, వారి(స)ని అనుసరించక పోయినచో ప్రపంచములో గల పర్వతములకు సమానంగా నా కర్మలున్నను నేనీ దైవవాణి సత్కారమును

పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్ని ముగించబడినవి."

(తజల్లియాత్ ఇలాహియ్యా, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411-412)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులే. వారి దైవవాణీలు కూడ పవిత్ర ఖుర్ఆన్ అనుసరణ, దాని వివరణలోనే గలవు.

నవూజుబిల్లాహ్ ఒకవేళ మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణీలను పవిత్ర ఖుర్ఆన్ కంటే గొప్పగా భావించినచో ధన త్యాగములు చేసి ప్రపంచములో పవిత్ర ఖుర్ఆన్ అనువాదములను ప్రచురించక పోయేవారము. వాటికి బదులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణీలను ప్రచురించే వారము. ఇప్పటి వరకు 75 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ సంపూర్ణ అనువాదములు ప్రచురించబడెను. ఇంకా కొన్ని భాషలలో అనువాదము కొనసాగుచున్నది. 111 భాషలలో పవిత్ర ఖుర్ఆన్ ఎంపిక చేసిన సూక్తుల అనువాదమును ప్రచురించినాము.

పెద్ద పెద్ద ఇస్లామీయ ప్రభుత్వములు, ఆర్థికంగా బలమైన సంస్థలు ఎన్ని భాషలలో పవిత్ర ఖుర్ఆన్ అనువాదములు ప్రచురించినారో చెప్పగలరు. ఖాతమున్నబియ్యీన్ నిజమైన అర్థము, భావమును అహ్మదీయులమైన మేము గ్రహించినాము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అను ప్రచారము కూడ ప్రపంచములోని విభిన్న దేశములలో తమ తమ భాషలలో అహ్మదీయులే చేయుచున్నారు. అయిన కూడ నవూజుబిల్లాహ్ అహ్మదీయులు ఖత్మె నబువ్వత్‌ను నమ్మరని వీరు ఆరోపిస్తారు.

ఖత్మె నబువ్వత్ అర్థము, భావము ఏ విధముగా మాకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినారో దాని సమీపానికి కూడ ఖత్మె నబువ్వత్ పతాకము మోయుచున్నామని ప్రకటించుకుంటున్న వీరు చేరలేరు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా విశ్వసిస్తామా? లేదా? అనే విషయాన్ని వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఈ విధముగా తెల్పిరి: " రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియీన్‌గా నమ్మడం లేదని నా పై, నా జమాఅత్‌పై ఆరోపణ చేయుచున్నారు. ఇది మాపై అతి పెద్ద ఆరోపణ అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. మేము విజ్ఞానముతో, అవగాహనతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్మిన, విశ్వసించిన దానిలో లక్షవ వంతు కూడ ఇతరులు విశ్వసించరు. వారికా స్థాయి కూడ లేదు. ఖాతముల్ అన్బియాలో గల వాస్తవము, గుప్తమును వారు అర్థము చేసుకోలేరు. వారు తమ తాత ముత్తాతలతో ఒక పదము మాత్రమే విన్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మె నబువ్వత్ అంటే ఏమిటో వారికి తెలియదు. దానిని విశ్వసించు భావము తెలియదు. మేము సంపూర్ణ జ్ఞానముతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా నమ్ముతామని అల్లాహ్ తఆలాకు బాగుగా తెలుసు. ఖత్మె నబువ్వత్ వాస్తవికతను అల్లాహ్ తఆలా మాకు ఏ విధముగా తెలిపినాడనగా దానితో మేమొక ఆనందమును పొందుచున్నాము. ఈ చెలిమ నుండి నీరు త్రాగిన వారు తప్ప మిగతా వారు దీని ఆస్వాధమును పొందలేరు.

(మల్ఫూజాత్ సంపుటి 1,పుట 342)

ఖత్మె నబువ్వత్ యదార్థమును తెలుపుచు మరో చోట వారిట్లనిరి: " ఖాతముల్ ముమినీన్, ఖాతముల్ ఆరిఫీన్, ఖాతమున్నబియ్యీన్ అయిన ప్రవక్తను అల్లాహ్ తఆలా మాకు ప్రసాదించెను. అదే విధముగా సంపూర్ణమైన ,సర్వ శ్రేష్టమైన గ్రంధమును ఆ ప్రవక్తపై అవతరింపజేసెను. ఖాతమున్నబియ్యీన్ అయిన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వము అంతమయ్యెను అని అనగా దాని అర్థం ఉరి వేసి చంపినట్లుగా అది అంతము కాలేదు. ఇలా ముగించుట గర్వించదగ్గ విషయము కాదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రవక్తృత్వము అంతమగుట అనగా ప్రవక్తృత్వ విశిష్టతలన్ని వారికి లభించినవని అర్థము. ఆదమ్ నుండి మరియమ్మ కుమారుడు మసీహ్ వరకు లభించిన వివిధ విశిష్టతలన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించబడినవి. ఈ విధముగా సహజముగనే వారు ఖాతమున్నబియ్యీన్ అయినారు. గత గ్రంధములలో యున్న విభిన్న ఆదేశములు, ఉపదేశములు పవిత్ర ఖుర్ఆన్‌లో చేర్చబడినవి. అందుకే పవిత్ర ఖుర్ఆన్ సర్వోన్నత గ్రంధముగా నిలిచెను."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 341-342)

ఈ వాస్తవము మనలను వ్యతిరేకించు వారికి తెలియదు. ధర్మ విద్వాంసుల గుప్పిట్లో చిక్కుకొన్న సామాన్య ప్రజలను వారు బయటికి వెళ్ళనివ్వడం లేదు. వారిని అనుసరించేవారికి ఈ వాస్తవము తెలిసినచో ధర్మమును వ్యాపారముగా మార్చుకున్న వీరి వ్యాపారము నష్టాల పాలగును.

ఖత్మెనబువ్వత్ యొక్క అర్థాన్ని తెల్పుచూ మరొక వారు (అ) ఇట్లనిరి: " ఖత్మెనబువ్వత్ అంశంలో నేను తెలుపదలచిన మరొక ముఖ్యవిషయం ఏమిటనగా, ఖతమున్నబియిన్‌కు ఎంతో విశాల భావం గలదు. అదేమనగా ప్రవక్తుత్వ విశిష్టతలన్ని ఆదామ్ అలైహిస్సలాం నుండి ప్రారంభమై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారితో ముగిసినవి. ఇది ఒక సాధారణమైన మరియు అందరు అర్థం చేసుకోగల భావం. రెండవ భావం ఏమిటనగా ప్రవక్తుత్వ విశిష్టతల పరిధి మొత్తం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై ముగిసినది. వాస్తవమేమనగా పవిత్ర ఖుర్ఆన్ అసంపూర్ణ విషయాలన్నింటిని సంపూర్ణము చేసెను. ఫలితముగా ప్రవక్తుత్వం ముగిసిపోయినది. అందుకోసమే **అల్ యౌమ అక్మల్తు లకుం దీనకుం** (అల్ మాయిదా: 4) ను అనుకూలముగా ఇస్లాం ధర్మము చేరుకున్నది. మొత్తానికి ఇవి ప్రవక్తుత్వ చిహ్నాములు. వాటి వాస్తవికతపై, వారి విశిష్టతలపై చర్చించవలసిన అవసరం ఏ మాత్రం లేదు. నిబంధనలు స్పష్టముగా, అందరికి అర్థమయ్యేలా గలవు. అంతేగాకా అవి నిరూపించబడిన ఆధారాలని అందరికి తెలుసు. ఇలాంటి విషయంలలో పడడం ఒక విశ్వాసికి తగదు. విశ్వసించడం తప్పని సరి. ఒకవేళ ఏ వ్యక్తి అయినా ఏదేని ఆరోపణ చేసినచో దానిని మేము ఖండించెదము. ఒకవేళ అప్పటికి అవి ఖండించలేని స్థితికి చేరుకున్నచో వాటి ఖండనకు కావలసిన పరిష్కార మార్గాలను అన్వేషించమని ఆరోపించే వారికే సూచించెదము. ఏది ఏమైనప్పటికి ప్రవక్తుత్వ ముద్ర ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వ చిహ్నాలలో ఒక చిహ్నాము. ప్రతి ముసల్మాను, ప్రతి విశ్వాసి ఈ విషయంపై తప్పక విశ్వాసం తీసుకరావలెను."

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 286-287)

కావున నేను ముందు తెల్పినట్లు ఎవరైన ఖత్మెనబువ్వత్‌ను తిరస్కరించువారు ఉన్నచో వారు ముసల్మానులే అనబడరు. వారు ఇస్లాం

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ధర్మము నుండడి బహిష్కరించిన వారగుదురు. మరల ఖత్మేనబువ్వత్ స్థాయిని, ఇస్లాం వైభవమును, ఇతర ధర్మాలపై ఇస్లాంకు ఉన్న ఘనత ఏమిటి? అనే విషయాలను నిరూపిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " ఎక్కడైతే ఆధారాలు, వివేకములు అంతమగునో అదే ఖత్మేనబువ్వత్ హద్దు అని మనము భావించుకోవలెను. దీని తరువాత అధార్మికుల వలే లోపాలను అన్వేషించడం అవిశ్వాసంనకు దారి తీయును. ప్రతి విషయంలో స్పష్టమైన ఆధారాలు ఉండును. వాటిని అర్థం చేసుకోనుటకు సంపూర్ణ విజ్ఞానం, పరిపూర్ణమైన అవగాహన రెండు ఉండవలెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆగమనంతో విశ్వాసం, వివేకం రెండు పరిపూర్ణ స్థాయికి చేరుకున్నవి. ఇతర ధర్మాల వారికి కూడ వివేకం చేకూరింది. మరే ఇతర జాతుల వారికి ఇంతటి స్పష్టమైన, వికాసవంతమైన ధర్మ శాస్త్రము లభించలేదు. ఒకవేళ వారికి లభించినచో వారు అరబ్బులపై ప్రభావం చూపకుండ ఉండేవారా?. అందుకే అరబ్బు నుండి అన్ని జాతులకు వెలుగునిచ్చు, అన్ని ప్రాంతాల వారికి కాంతి నిచ్చు ఒక సూర్యుడు ఉదయించెను. (ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయి. వారు అన్ని జాతుల వారి, అన్ని ప్రాంతాల వారి జీవితాలలో వెలుగును నింపిరి.) అంతేగాకా దైవారాధనకు చెందిన, మరియు ప్రవక్తుత్వ అంశంనకు చెందిన సమస్యలన్నింటిని అదిరోహించే స్థోమత నేడు ప్రపంచంలో కేవలం ఒక్క పవిత్ర ఖుర్ఆన్‌కే గలదు. ముసల్మానులకు ఇంత వైభవోపేతమైన గ్రంథము లభించడం చాలా అదృష్టము. ఆరోపణలు చేయువారు, ఇస్లాం బోధనలను, శిక్షణా విధాలను వ్యతిరేకించే వారు ఆధ్యాత్మికత రహితమైన మనస్థత్వంతో, అవిశ్వాసంతో ఆరోపణలు చేయుచున్నారు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 283)

కావున నేడు కేవలం ఇస్లాం ధర్మము ఒక్కటే అరబ్బు దేశం నుండి ప్రారంభమై ప్రపంచ నలుమూలలో గల అన్ని ప్రాంతాలకు వ్యాపించినది. నేటికి దాని సత్యమైన బోధనలతోనే అది ప్రపంచమంతయు వ్యాపిస్తున్నది. నేడు దైవ ఏకత్వము, ఆం హజ్రత్ సల్లం ప్రవక్తృత్వ స్థానమును నేడు ప్రపంచములోని ప్రతి కోణము, పట్టణము, గ్రామము, వీధిలో అహ్మదియ్య జమాఅత్ వ్యాపిపంజేయుచున్నది. ఖత్మె నబువ్వత్ నిజమైన భావము, వారిపై అవతరించిన శాసనము తెలిసినవారము మనము ఒక్కరమే.

ఇతర మతములకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి విడమరచి చెప్పింది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రమే. అంతే కాక గత ప్రవక్తల బోధనలలో ఎంతగా మార్పులు చోటు చేసుకున్నాయనగా వాటి ప్రవక్తల స్థాయి, సత్యము తెలియడం లేదని కూడ మరల వారు తెలిపిరి. గత ప్రవక్తల స్థాయి, సత్యమును తెలుపుట కూడ వారి సల్లం గొప్పతనమే. కేవలం వారి (స) స్థాయిని గూర్చి యే గాకుండా, గత ప్రవక్తల బోధనలన్ని యు మార్పు చెందినవని, వాటి ద్వారా ఆయా ప్రవక్తల స్వచ్ఛత, స్థాయి మరియు వారు సత్యవంతులా? అసంత్యవంతులా? అనే విషయాలు ఎవరికి అర్థం కావడం లేదని కూడ తెల్పిరి. కాని ఈ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే గత ప్రవక్తల సత్యతకు సాక్ష్యం నిచ్చారు. ఈ విషయంను వివరించి తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి: "మానవ శక్తులకు పూర్తి శిక్షణనిచ్చి, వాటికి రక్షణ కల్పించునట్టి బోధనలే సంపూర్ణమైన బోధనలు. అవి కేవలం ఒకే అంశంనకు ప్రాధాన్యత నివ్వవు. ఇంజీల్ బోధనలు మనకు ఏమి బోధిస్తున్నవో ఒక్క సారి చూడుము. అందుకు భిన్నముగా మానవ శక్తి ఏ విధముగా వ్యవహరిస్తున్నది. మానవ శక్తులు, మానవ నైజం దేవుని ప్రయోగాత్మక గ్రంథముతో సమానం. కావున అతని ఉచ్చరణల కలయిక దైవ గ్రంథము లేదా దైవ బోధనలుగా పేర్కొనబడగా, దానిని ఆకారం, దాని బోధనలను భిన్నముగా ఎందుకు ఉండును. అదే విధముగా ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించనిచో పూర్వ కాలంలో అవతరించిన ప్రవక్తల గుణగణాలు, వారు చూసిన అద్భుతాలు, వారు నిర్దేశించిన మార్గదర్శకాలు, వారి దైవ శక్తులపై తప్పకుండా అనుమానములు ఏర్పడును. కాని హుజూర్ (స) అవతరించి వారందరి పవిత్రతకు సాక్ష్యమునిచ్చిరి. అందుకే వారి ప్రవక్తుత్వ నిదర్శనాలు సూర్యుని కాంతి కన్న ఎంతో తేజోవంతమైనవి. అనంతమైనవి, అనేకమైనవి. కావున వారి ప్రవక్తుత్వంపై, వారి ప్రవక్తుత్వ సంకేతాలపై ఆరోపణలు చేయడం ఎలా ఉండుననగా, పగలు సూర్యోదయం అయినకూడ ఒక గ్రుడ్డి వాడు ఇది పగలు కాదు. ఇంకా రాత్రివేళయే అని చెప్పినట్లు ఉండును. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రపంచములో అవతరించనిచో ఇతర ధర్మాల వారందరు అంధాకారంలోనే ఉండేవారు. విశ్వాసం నాశనమై ఉండేది. భూమండలం దేవుని కోపానికి ఆహుతి అయ్యి, శాపనార్థాలతో నిండి నాశనమయ్యేది. ఇస్లాం దీపం వలే వెలుగునిచ్చును. అది ఇతరలను కూడ అంధాకారంలో నుండి బయటికి తీసుకవచ్చెను. తౌరాత్‌ను పఠించినచో స్వర్గం, నరకం గూర్చి అతి కష్టముగా దొరకును. ఇంజీల్‌ను పఠించినచో దైవారాధన గూర్చి మనకు లభించుట చాలా కష్టమగును. ఈ రెండు దైవ గ్రంథాలే అని చెప్పడంలో ఎలాంటి సంశయం లేదు. అవి దైవ గ్రంథాలే అయినను వాటిలో ఎలాంటి వెలుగు కనిపించును. మోక్షము పొందడానికి కావలసిన స్వచ్ఛమైన కాంతి, వాస్తవమైన వెలుగు కేవలం అది ఇస్లాం ద్వారనే లభించును. దైవారాధననే చూసినచో అది ఒక ఖడ్గము వలే అన్యారాధనను నాశనం చేసినట్లు పవిత్ర ఖుర్ఆన్‌ను ఎక్కడ తెరచి చూసిన మనకు తెలుస్తుంది. అదే విధముగా ప్రవక్తుత్వ సంకేతాలు కూడ అంతే స్పష్టముగా, తోజవంతముగా మనకు కనిపించును. వీటిని మించిన సంకేతాలు మరెక్కడ లభించవు. "

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 382-383)

ఇది వారు (అ) మనకు కల్పించిన ఖత్మేనబువ్వత్ యొక్క వాస్తవికత.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027


**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI


నేటి ఉలమాలు ఒకరు మరొకరిని నిందుంచుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారు. కాని ఇతర ధార్మల వారికి వారి బలహీనతలను, ఇస్లాం ఘనతను చూపుచూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను నిరూపించడానికి మాత్రం సహసించడం లేదు. ఈ పనిని నేడు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందించిన విజ్ఞానం మరియు స్ఫూర్తితో అహ్మదీయులు నెరవేరుస్తున్నారు. అయినా కూడ ప్రపంచ దృష్టిలో మేము అవిశ్వాసులముగా, వారు విశ్వాసులుగానే భావించబడుచున్నాము.

వారు రచించిన వారి ఒక పుస్తములో తమ ప్రకటణ వాస్తవమును గూర్చి తెల్పుచూ ఇట్లనిరి: " ఒక దుష్టుడు, దుర్మార్గుడు తానంతట తానే ప్రవక్తనని, సందేశహరుడినని ప్రకటించుకున్న వ్యక్తి పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్వసించ గలడా?. అంతేగాకా పవిత్ర ఖుర్ఆన్ మరియు **వలాకిన్ రసూలల్లాహి వ ఖాతమన్నబియీన్** అనే ఖుర్ఆన్ సూక్తి దైవ సూక్తి అని విశ్వసించగల వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత తనకు తాను ప్రవక్తనని, సందేశహరడనని ప్రకటించుకోగలడా?. అందుకే న్యాయబద్ధులైన వారు గ్రహించవలసిన విషయం ఏమిటనగా, ఈ భవదీయుడు ఎన్నడు, ఏ సందర్భములో తనకు తాను స్వతంత్ర ప్రవక్తనని, సందేశహరుడినని ప్రకటించుకోలేదు. కాని భావరీత్య, నింఘంటువులోని పదము యొక్క అర్థం రీత్య సంభాషించుటలో ఆయా పదాన్ని ఉచ్చరించినచో అందులో ఎలాంటి తప్పు లేదు, దీని వలన వారు అవిశ్వాసులు కారు. కాని నేను సాధారణ ముసల్మానులకు సంశయం కల్గించు ఏ సందిగ్ధ పదమును వాడుటకు సముఖత చూపను. కాని అల్లాహ్ తాలా నుండి నాకు అందిన సువార్త వాణులలో, దైవ వాణులలో నబి (ప్రవక్త), రసూల్ (సందేశహరుడు)అనే పదాలు అసంఖ్యాముగా గలవు. కావున నేను ఒక అవతార పురుషుడైనందున ఆయా పదాలను నేను దాచపెట్టలేను. ఉపసహరించలేను. కాని నేను పదే పదే మీ ముందు ప్రస్తావించిన విషయమేమనగా, ఆ దైవవాణులలో నాగురించి పేర్కొనబడిన రుసుల్, రసూల్ లేదా నబి అనే పదాలు వాటి వాస్తవమైన అర్థాల వలన పేర్కొనబడలేదు. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా, వారి తరువాత ఏ ప్రవక్త అవతరించడు, గతంలో వచ్చిన ప్రవక్తలే గాని, క్రొత్తవారే గాని. నేను ఎంతో స్పష్టముగా తెలియపర్చిన మా అభిమతం ఏమిటనగా, **వమన్ ఖాల బఅదా రసూలినా, వ సయ్యదినా ఇన్ని నబియ్యున్ అవ్ రసూలున్ అలా వజ్‌హిల్ హఖీఖతి వల్ ఇఫతరాయి వ తరకల్ ఖుర్ఆనా వ అహకమ షరియ్యతిల్ ఘుర్రాయి ఫ ఉవ కాఫిరున్.** అనగా, మా అభిమతం ఏమనగా, ఒక వ్యక్తి స్వతంత్రముగా ప్రవక్తనని ప్రకటించుకొన్నచో, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహముల నుండి తనను తాను వేరు చేసుకున్నచో, వారి పవిత్రమైన చెలిమ నుండి దూరముగా ఉంటూ, తానే స్వయముగా ప్రవక్తగా ప్రకటించుకున్నచో అతడు ద్రోహి, అధర్మికుడు. ఇలాంటి వ్యక్తి తనకంటూ ఒక వేరు కలిమను సృష్టించుకోవాలి, నూతన ఆరాధనల విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అతను ఇచ్చే ఆదేశాలలో తప్పక మార్పులు, చేర్పులు చేసుకోవాలి. అంతేగాకా ఇలాంటి వ్యక్తి ముసల్మా కజ్జాబ్‌కు సోదరుడు, అవిశ్వాసుడు అని పిలువబడడంలో ఎలాంటి తప్పు లేదు. అతడు పవిత్ర ఖుర్ఆన్‌ను అనుసరించునని ఇలాంటి దుర్మార్గుని గూర్చి ఎలా చెప్పగలము."

(అంజామ్-ఏ- ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 27-28)

కావున ఒకవేళ అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో, వారి(స) ధర్మ శాస్త్రమును అనుసరించు వారిలో ఎవరికైన ఈ అరుదైన గౌరవంను కల్పించ దలచినచో తప్పక కల్పించ వచ్చును. అంతేగాని ఇతరులకు కల్పించలేడు. మరెవ్వరు కూడ వారి శిష్యరికం నుండి దూరమై ముసల్మానుడని అనిపించుకోలేడు. ఈ విషయంనే మరల విపులీకరించి తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి: " మేము ముసల్మానులము, మేము దేవుని గ్రంథమును విశ్వసిస్తాము. అంతేగాకా మా ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రవక్త, అతని సందేశహరుడని, వారు (స) ఎంతో శ్రేష్టమైన ధర్మమును స్థాపించినారని కూడ విశ్వసిస్తాము. అంతేగాకా వారు (స) ఖాతముల్ అన్బియా అని, వారి తరువాత కేవలం వారి శిష్యరికంలో వారి(స) నుండి శిక్షణ పొందిన వారు మరియు వారు చేసిన భవిష్యవాణులకు అనుసరించి కాకుండా మరెవరు కూడ ప్రవక్తలుగా అవతరించరని కూడ విశ్వసించెదము. అదే విధముగా అల్లాహ్ తాలా ఈ సమాజపు పుణ్యపురుషలతో, దైవజనులతో సంభాషించునని, సువార్తవాణులు అందజేయునని, వారిని కూడ ప్రవక్తల రూపంలో పరివర్తనం చేయునని, అంతేగాని వారు వాస్తవముఆ ప్రవక్తలు అనబడరని కూడ మేము విశ్వసించెదము. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్ ధర్మ శాస్త్రమునకు కావలసిన అవసరాలన్నింటిని తీర్చివేసినది, కావున వారికి పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానంలు, వివేకములు అందించబడుతాయని, అంతేగాని వారు ఆ పవిత్ర ఖుర్ఆన్ ధర్మ శాస్త్రములో ఎలాంటి హెచ్చు తగ్గులు చేయలేరని, ఒకవేళ ఎవరైన పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏ ఒక్క వాఖ్యమును హెచ్చించినా లేదా తగ్గించినా అలాంటి వారిని షైతాన్ సంతతి అని పిలువబడునని కూడ విశ్వసించెదము.

అంతేగాకుండా మా దృష్టిలో ఖత్మేనబువ్వత్ యొక్క భావమేమనగా, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రవక్తలందరికన్న, సందేశహరులకన్న ఎంతో గొప్పవారు, వారిపై ప్రవక్తుత్వపు విశిష్టతలు, ప్రత్యేకతలు అన్నియు వాటి అంతిమ స్థాయికి చేరుకున్నవి. అంతేగాకుండా వారు సల్లల్లాహు అలైహి వసల్లం గారి తరువాత ప్రవక్తుత్వపు సింహాసనంపై కేవలం వారి సమజానికి చెందిన వారు, వారిని మనస్ఫూర్తిగా అనుసరించిన వారు, వారి ఆధ్యాత్మిక స్థాయి నుండి అన్ని రకాల అనుగ్రహములను పొందిన వారు, వారి తేజస్సుతో ప్రతి భింభించు వారు మాత్రమే అధిష్టించగలరు. ఈ విధమైన విధానంలో ఎలాంటి అవమానం లేదు. ఇది అవమాన పడవలసిన స్థాయి కూడ కాదు. అంతేగాకా ఇదేమి స్వతంత్రపు ప్రవక్తుత్వం కాదు. ఇది ఆశ్చర్యపడవలసిన స్థానం అంతకన్న కాదనేది మా అభిమతం. ఒక రకముగా చెప్పదలచినచో ఇలా ఇతర దర్పములో కనిపించే అహ్మద్ ముజ్తభా గారి ప్రతి రూపం కూడ వాస్తవానికి వారి రూపమే. ఒక వ్యక్తి రూపమును అల్లాహ్ తాలా ఒక దర్పములో చూపినప్పుడు ఏ వ్యక్తి కూడ దానిని అవమానముగా భావించడు. ఎందుకనగా శిష్యుల విషయంలో, కుమారుల విషయంలో అవమానం అనేది పెల్లుభీకదు. కావున ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అనుగ్రహము పొంది, వారిలో తనను తాను అంకితం చేసుకున్నచో ఆ వ్యక్తి వాస్తవానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి




వ్యక్తిత్వంనకు ప్రతి భింభమే అవును గాని మరొక వ్యక్తిత్వం ఎలా అవుతుంది?. ఇలా ఎందుకు జరుగుననగా, అర్పించుకున్న వ్యక్తి సర్వస్వమును అర్పించుకొను సంపూర్ణ స్థాయికి చేరి ఉండును. పైగా వారి రూపంలో ప్రతి రూపమై, వారి దుప్పటిని కప్పుకున్న వాడగును. అంతేగాకా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండే ఆధ్యాత్మికతను పొందిన వాడగును. వారి(స) అనుగ్రహపు వలనే వారి ఉనికి పరిపూర్ణతను పొంది ఉంటుంది. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ద్వార లభించే శుభములకు ఇదే ఒక గొప్ప నిదర్శనం. అంతేగాకా ప్రజలు నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి సౌందర్యమును వారి అనుచరులలో తిలకించెదరు. ఆ అనుచరులు అమితమైన అభిమానంను కల్గిగం ఉండడం వలన, స్వచ్ఛత వలన వారిలో మమేకమై పోయారు. అలాంటి వారిని వ్యతిరేకిస్తూ సంభాషించడం మూర్ఖత్వమవుతుంది. అంతేగాకా ఇది అల్లాహ్ తాలా నుండి వారి (స) పారంపర రహిత్యమునకు ఒక గొప్ప నిదర్శనం. విజ్ఞతతో ఆలోచించే వారికి ఈ విషయంలో ఎలాంటి వివరణల అవసరం లేదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శారీర పరంగా ఏ పురుషునికి తండ్రి కాకున్నను, వారి ప్రవక్తుత్వ పరంపర రీత్య ఆధ్యాత్మికతలో వృద్ధి చెందిన ప్రతి ఒక్కరికి వారు తండ్రియే. అంతేగాకా వారు ప్రవక్తలందరికి గౌరవ భిరుదు, సజ్జనులందరికి అధినాయకుడు. కావున నేడు అల్లాహ్ తాలా ఆస్థానంలోకి ప్రవేశించుటకు వారి(స) ఆమోదయోగ్యమైన ముద్ర మరియు వారి సాంప్రదాయమును పూర్తిగా అవలంభించు వ్యక్తియే అర్హుడగును. అంతేగాకా నేడు వారి (స) ని ఆమోదించకుండా, వారి ధర్మముపై స్థిరత్వమును కల్గి లేకుండా ఏ సత్కార్యమును చేసిన, ఎన్ని ఆరాధనలు సల్పిన అవి దేవుని సన్నిధిలో ఆమోధయోగ్యం కావు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరముగా ఉండే వ్యక్తి మరియు తమ శక్తి, సామర్థ్యములను పూర్తిగా ఖర్చు చేస్తూ వారి(స)ని అనుసరించని వ్యక్తి పూర్తిగా నాశనమైపోవును. నేడు వారి తరువాత ఏలాంటి నూతన ధర్మ శాస్త్రము అవతరించదు, మరే గ్రంధము కూడ వారి ధర్మ శాస్త్రమును రద్దు చేయదు. మరెవ్వరు కూడ వారి(స) పవిత్ర వాఖ్యలను మార్చి వేయలేరు. ఏ వర్షం కూడ వారి కాలంలో కురిసిన వర్షంను పోలి ఉండదు. (అనగా దైవవాణి) పవిత్ర ఖుర్ఆన్ అనుసరణ నుండి ఎవరైతే ఒక్క అణువంతయు కదిలిన వారు విశ్వాస పరిది నుండి వైదొలిగిన వారగుదురు. అంతేగాకా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నిరూపించబడిన ఆదేశాలన్నింటిని అనుసరించనంత వరకు ఏ వ్యక్తి కూడ పరిపూర్ణ విజయమును సాధించలేడు. వారు (స) చేసిన ఉపోద్ఘాతములో నుండి ఏ ఒక్క ఉపోద్ఘాతమును వీడిన అతడు మార్గభ్రష్టుడవును. అదే విధముగా ఈ సమాజంలో ఒక వ్యక్తి ప్రవక్తనని ప్రకటించుకొని, ఈ ప్రవక్తుత్వం కేవలం పురుషులందరిలో ఉత్తముడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శిక్షణ, అనుగ్రహం, వారి మార్గదర్శకత్వం వలనే లభించినదనే అభిమతంను కల్గి యుండనిచో అతని ప్రకటణ అసత్యమైనదే అగును. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ అత్యుత్తమమైన దైవ గ్రంథమని విశ్వసించనిచో వారు కూడ నాశనమైపోవుదురు. అంతేగాకా వారు దుష్టులలో, దుర్మార్గులలో కలసిపోవుదురు. అంతేగాకుండా ఒక వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటణ చేసుకొని, తాను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలోని వాడనని, వారి అనుగ్రహము వలనే నేను ఈ స్థాయికి చేరుకున్నాని , వారి తోటలోని ఒక ఫలమునని, వారి వర్షపు ఒక చుక్కనని, వారి వెలుగులో ఒక కిరణంను అని భావించని వ్యక్తి శాపగ్రస్తుడు. అతనిపై, అతని కుటుంబీకులపై, అతని అనుచరులపై, అతని సహచరులపై దేవుని శాపం అవతరించును. " మరల వారిట్లనిరి: " ఆకాశం క్రింద మనకు ముహమ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరే ఇతర ప్రవక్త లేడు. పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము మనకు లేదు. వారిని ఎవరు వ్యతిరేకించిన కూడ వారు తమను తాము నరకంలో పడేసుకున్న వారగుదురు."

(మవాహిబ్ ర్రహ్మాన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 699-701)

వారు (అ) అనేక చోట్ల ఖత్మేనభువ్వత్ వాస్తవమును, దాని స్థాయిని, అందుకు భిన్నముగా తమ స్థానమును, తమ స్థోమతను గూర్చి విపులీకరించి తెల్పిరి, అంతేగాకా ఒకవేళ ముసల్మానులు ఇస్లాం ధర్మముపై స్థిరముగా ఉన్నచో, మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తిగా అనుసరించినచో నేను రావలసిన అవసరం ఎందుకు వచ్చునని కూడ వారు ప్రశ్నించిరి. ఈ విషయమునే మరొక చోట తెల్పుచూ వారు (అ) ఇట్లనిరి: " ఖత్మేనభువ్వత్ ఉదాహరణను ఒకవేళ మనము ప్రాపంచిక ఉదాహరణలతో పోల్చి చూసినచో అందుకు ఉదాహరణగా మనము చంద్రుడిని చూడవచ్చును. అనగా చంద్రుడు ముందుగా నెలవంక నుండి ప్రారంభమై 14వ రాత్రి చేరుకొని తన పూర్తి అద్భుతమును చూపుతూ పౌర్ణమి వెన్నెలగా మారును. అనగా నిండు చంద్రుడిగా మారును. అదే విధముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వం కూడ పరిపూర్ణ స్థాయికి చేరుకుంది. కాని ప్రవక్తుత్వం బలవంతముగా అంతము గావింపబడినదని, మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు యూనుస్ బిన్ మత్తా పై కూడ ఎలాంటి ఆధిక్యత లేదని భావించే వారు వాస్తవానికి ఈ ఖత్మేనభువ్వత్ వాస్తవికతను గ్రహించలేదు. అంతేగాకా వారికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విశిష్టతలను గూర్చి, వారి ప్రాముఖ్యతను గూర్చి ఏమి తెలియదని అర్థం. వారికి అవగాహన లేనప్పటికి, వారికి సరైన విజ్ఞానం లేకున్నను పైగా వారు ఖత్మేనభువ్వత్‌ను తిరస్కరించు వారము మనమే అని ఆరోపణలు చేస్తుంటారు. ఇలాంటి వ్యాది గ్రస్తులను నేను ఏమి అనాలి?. వీరిపై ఏ విధముగా కనికరం చూపాలి?. ఒకవేళ వీరు ఈ స్థితికి చేరుకోనిచో స్వచ్ఛమైన ఇస్లాం ధర్మము నుండి వీరు దూరము వెళ్ళేవారు కాదు. అలాంటప్పుడు నా అవసరం ఏమి ఉండును?. వారి విశ్వాస స్థాయి చాలా దిగజారి పోయినది. వారు ఇస్లాం అర్థం నుండి, ఉద్దేశం నుండి పూర్తిగా అవివేకులైనారు. లేనిచో వారు సత్యవంతులతో శత్రుత్వంను పెంచుకునే వారు కాదు. ఫలితముగా వారు అవిశ్వాసులుగా మారేవారు కాదు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 342-343)

అనగా సత్యవంతులతో, అల్లాహ్ తాలా నుండి అవతరించబడిన వారితో, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల పూర్తి స్థాయిలో విశ్వాసం కల్గి ఉన్న వారితో శత్రుత్వంను పెంచుకోవలసిన అవసరం ఎందుకు వచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో శత్రుత్వంను పెంచుకొన్నారు. ఎందుకనగా అల్లాహ్‌తాలా అవతరించిన వారితో శత్రుత్వంను పెంచుకొన్నచో అది అవిశ్వాసంనకు దారి తీయును. కావున వీరు మనలను ఎందుకు అవిశ్వాసులని అంటున్నారు. అంతేగాకా ఒక ముస్లింను, కలిమా పఠించువారిని అవిశ్వాసులన్నచో వారినే ఇస్లాం ధర్మము విశ్వాస పరిధి నుండి వెలివేయును. ఈ విషయంను గూర్చి స్వయముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి హదీస్ గలదు.

(సునన్ అబి దావూద్, కితాబు సున్నత్, హదీస్ 4687)

కావున మనలను అవిశ్వాసులని ప్రకటించేవారు ఈ హదీస్ పరంగా స్వయముగా వారే అవిశ్వాస పరధిలోకి వచ్చెదరు. అందుకే సానుభూతి చూపుతు ముసల్మానులతో తెలియజేయునదేమనగా, మీరు మీ ప్రవర్తనలను పూర్తిగా మర్చుకొండి. దేవుడు ఏమి ఆశిస్తున్నాడో, ఏమి కోరుకుంటున్నాడో తెలుసుకొనుటకు , గ్రహించుటకు ప్రయత్నించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ కొన్ని ఉపదేశములను ఇక్కడ ప్రస్తావించాను. ఈ ఉపదేశముల వలన వారికి మార్గదర్శకం లభించినచో ఎంత భాగుండును. వారు మనపై ఆరోపణలు చేయుటకు బదులు తమ స్థితి గతులను గమనించుకున్నచో చాలా మంచిది.

పాకిస్తాన్ దేశంలో వారు తమ చట్టాన్ని సరి చేసుకుంటున్నప్పుడు,

వారు ఒక నిర్ణయానికి వచ్చిన కొన్ని రోజుల తరువాతొక పార్లమెంట్ సభ్యుడు మరల ఉద్రేకపూరిత ప్రసంగమును చేసెను. అతడు కేవలం పార్లమెంట్‌లో ఉన్న సభ్యులలో ఆవేశం నింపడమే గాకుండా దేశమంతట అల్లరులు, అరచకాలను సృష్టించుటకు ప్రయత్నించారు. ఫలితముగా అమ్మదీయులకు వ్యతిరేకముగా దేశ ప్రజలందరు పోరాడాలని వారి ఆలోచన. అంతేగాకా ఉపన్యసించిన వ్యక్తి తనకు తాను దేశభక్తుడనని, తనను మించిన మరొక దేశభక్తుడు దేశంలో ఎక్కడ లేడని నిరూపించుకొనుటకు కూడ ఈ విధముగా చేసెను. పలితముగా అతని రాజకీయ జీవితంలో ఒక క్రొత్త మార్పు సంభావించాలని ఆశించెను. కాని అక్కడి విజ్ఞాన వంతులు, సహృదయులు, శాంతిని ఆశించువారు, రాజకీయ నాయకులు ప్రింట్ మీడియా వారు వారిని తప్పు బట్టారు. అంతేగాకా వారు అతనికి నీవు చేసిన ఆరోపణలలో ఏఏ వాస్తవాలు దాగి ఉన్నవో ఒక్కసారి ఆలోచించమని నచ్చజెప్పరి. కావున పాకిస్తాన్‌లో తప్పుడు పనులను ఖండించు ఒక వివేక వంతుల సమూహం గలదని మనము సంతోషించవలెను.

స్వయముగా తన రాజకీయ భవిష్యత్తును చక్కదిద్దుకోవాలనే ఆలోచనతో ఉద్రేకపూరిత ఉపన్యాసం చేసిన వ్యక్తి జాతి పితా మహుని విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ శాఖకు డా॥ అబ్దుల్ సలాం అని నామకరణం చేయడం మేము జీర్ణించుకోలేక పోవుచున్నాము. ఎందుకనగా అతడు ఒక అవిశ్వాసి, పైగా ఖత్మేనబువ్వత్‌ను నిరాకరించువాడని ప్రసంగం చేసెను.

అతడు ముందుగా ఆలోచించవలసిన విషయమేమనగా ఈ పేరును పెట్టినది కూడ అతని పార్టికి చెందిన అధ్యక్షుడే కదా!. అతడు దేశ ప్రధాని కూడ. ఈ రెండు పదవులే గాకా ఈ ఆరోపణలు చేసిన వారికి అతడు స్వయాన కుతురిని ఇచ్చిన మామ. ఆ పేరు పెట్టుచున్న సమయంలో అతడు ఈ పౌరుషంను ఎందుకు చూపలేక పోయాడు. ఎందుకనగా నేడు వారి పార్టిపై కొన్ని నిందలు పడుచున్నవి. కావున వారు తమపై వచ్చిన నిందలను దూరం చేసుకొనుటకు వారి నోటికి వచ్చినట్లు అహ్మదీయులను గూర్చి మాట్లాడుచున్నానరు.

మిగిలిన విషయం ఏమనగా, ఎవరి పేరు పెట్టాలి? ఎవరి పేరు పెట్టకూడదు అనే విషయాలతో అహ్మదీయులకు అంతగా పెద్ద నష్టం ఏమి జరుగదు. వాస్తవానికి ఏ రోజున వారి పేరును నిర్ధారించారో, ఆదే రోజున డా॥ అబ్దుల్ సలాం గారి కుటుంబసభ్యులు అనగా వారి కుమారులు పాకిస్తాన్ దేశ ప్రధానికి ఒక లేఖ వ్రాసారు, దానికి ప్రధాన మంత్రి ఇంత వరకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఆ లేఖలో వారు ఇలా వ్రాసిరి: డా॥ గారు మరణించిన 20 సంవత్సరాల తరువాత పాకిస్తాన్ ప్రభుత్వానికి పాకిస్తాన్‌కు చెందిన ఈ ప్రముఖ శాస్త్రవేత్త పేరును విశ్వ విద్యాలయానికి చెందిన ఒక శాఖకు పెట్టాలి అనే ఆలోచనల వచ్చినదా?. మరల వారు ఆ లేఖలో ఇలా వ్రాసిరి: వాస్తవానికి పాకిస్తాన్ ప్రభుత్వపు రాజ్యంగము మా తండ్రి గారిని ముస్లిమేతరుడని, అవిశ్వాసుడని నిందించినది. ఈ విషయం వలన వారు చాలా కలత చెందారు. అ యినా కూడ వారు తమ దేశ గుర్తింపును వదులుకోలేదు. వాస్తవానికి వారికి బ్రిటిష్ ప్రభుత్వం, ఇటలి ప్రభుత్వం, భారతదేశ ప్రభుత్వం అత్యంత అరుదైన గుర్తింపును ఇచ్చుటకు సిద్ధముగా ఉండేవి. అందుకు వారు వారికి నేను గతంలో పాకిస్తాన్ పౌరుడినే, నేడు పాకిస్తాన్ పైరుడినే, ఇక ముందు కూడ పాకిస్తాన్ పౌరుడిగానే ఉంటాను అని సమాధానం ఇచ్చిరి. అంతేగాకా వారు పాకిస్తాన్ దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. మొత్తానికి వారి కుటుంబసభ్యులు ప్రధాని గారికి ఒక లేఖ వ్రాసారు. మేము ముసల్మానులము, అల్లాహ్ ప్రసన్నత కోసం మేము జమాఅత్ అహ్మదియ్యతో అనుబంధమును ఏర్పర్చుకున్నాము. మేము మసీహ్ మౌవూద్‌ను విశ్వసించాము. కావున మీరు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్త చేయుటకు బదులు చింతిస్తున్నాము. మా హక్కులు పాకిస్తాన్‌లో చెల్లించబడడం లేదు. మమ్ము మేము భావించుకున్న విధముగా భావించడం లేదు. మమ్ములను మీ నుండి వేరు చేసారు. ఈ విధముగా డా॥ గారి పిల్లలు వారి నిర్ణయాన్ని ఖండించిరి.

ఒకవేళ పాకిస్తాన్ ప్రభుత్వం ఈ పేరును మార్చదలచినచో ఎంతో సంతోషంగా మర్చుకోవచ్చును. సలాం కుటింబీకులకు, అహ్మదీయ జమాఅత్ సభ్యులకు దీని వలన జరుగే నష్టం ఏమి లేదు. మరల ఆ పార్లమెంట్ సభ్యుడు ఇలా ప్రసంగించెను. అహ్మదీయులను సైన్యంలో చేర్చుకోకూడదు. కాని పాకిస్తాన్ దేశ చరిత్ర చెప్పునదేమనగా, నేటి వరకు సైన్యంలో చేరిన ప్రతి అహ్మదీయుడు దేశం కొసం అన్ని రకాల త్యాగాలను చేశారు. సాధరణముగా సైనికులు, జూనియర్ కమాండ్, కర్నల్ మేనేజర్ వరకే త్యాగాలు చేస్తారు. కాని అహ్మదీయులు జర్నల్ స్థాయికి చేరుకున్నను వారు దేశ భద్రత కోసం పోరాడుతూ వీరమరణంను పొందిరి. ఈ విషయాన్ని నేడు పాకిస్తాన్ మీడియా చర్చిస్తుంది. వాస్తవాలు బహిర్గతమవుచున్నాయి. మీడియా వారు జర్నల్ అక్తర్ మరియు జర్నల్ అలిల పేర్లను కూడ బయటపెట్టిరి. వీర మరణం పొందిన జర్నల్ ఇఫ్తిఖార్ గారి పేరును కూడ ప్రస్తావిస్తూ నీవు ఏమి మాట్లాడుచున్నవో ఆలోచించుమని ఆ పార్లమెంట్ సభ్యున్ని సూచించెను. ఈ పార్లమెంట్ సభ్యుడు సైన్యంలో చేరి కేవలం క్యాప్టెన్ స్థాయి వరకే చేరుకొనెను. ఆ తరువాత ఆ దేశ ప్రధానికి లేదా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కి అల్లుడు కావడం వలన సైనిక ఉద్యోగంను వీడి రాజకియంలోకి ప్రవేశించెను. ఒకవేళ దేశం మీద అంతగా ప్రేమ ఉన్నచో సైన్యంలోనే కొనసాగవలసి ఉండేది. పైగా దేశం కోసం ప్రాణాలను కూడ త్యాగం చేయవలసింది.

అదే విధముగా అహ్మదీయులు దేశభక్తిని కల్గి ఉండరని నిందిస్తారు. వీరు దేశ భక్తులు కారని ప్రచారం చేస్తున్నారు. కాని నేను ఖచ్చితముగా మీకు తెలియజేయనదేమనగా నేడు పాకిస్తాన్‌లో కేవలం అహ్మదీయులే **హుబ్బుల్ వతని మినల్ ఈమాని** అనే హదీస్‌పై పూర్తి విశ్వాసాన్ని కల్గి ఉన్నారు. దీనిని ఆచరణ రూపంలో చూపుతూ , తమ ధన , మాన ప్రాణాలను కూడ త్యాగం చేస్తున్నారు. రాజకీయ వ్యాపారాలను మెరిపించుకోవడం కోసం వీరు ప్రయత్నాలు చేయడం లేదు. మాకు రాజకియాలతో ఎలాంటి సంబంధం లేదు. ధర్మము కోసం ప్రాణాలు అర్పించేవారము. అంతేగాని ధర్మము పేరుతో రాజకియాలు చేసేవారము, రక్తపాతం చిందించే వారము ఏ మాత్రం కాదు. మేము ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా ఖాతమున్నభియాన్ అని విశ్వసించెదము. వారి గౌరవం కొరకు ఏలాంటి త్యాగానికైన సిద్ధముగానే ఉన్నాము. ఇక ముందు కూడ సిద్ధముగానే ఉంటాము. ఇన్షా అల్లాహ్. అలనాటి నుండి నేటి వరకు ఏ దేశం కోసం అహ్మదీయులు తమ ప్రాణాలను కూడ త్యాగం చేయుచున్నారో ఆ దేశంను సురక్షితముగా కాపాడాలని అహ్మదీయులందరు దుఆలు చేయగలరు. దౌర్జన్యం, దుర్మార్గం చేయు రాజకీయ నాయకుల నుండి ఆ దేశాన్ని రక్షించుగాకా!. ప్రపంచపు స్వతంత్ర, స్వాభిమానం గల దేశాలలో పాకిస్తాన్‌ను కూడ ఒక దేశంగా తీర్చుదిద్దును గాకా! (ఆమీన్)

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

**"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"**

( 12 వ పేజి తరువాత చదువుము)

చోనియాకు బదిలీ అయిరి. వారి స్వభావములో నాటబడిన ఇస్లాం బీజము ఇక్కడే మొలకెత్తడం మొదలయ్యెను. ఇస్లాం ప్రేమ, తియ్యదనము వారి నాడిలో ప్రవహించడం మొదలయ్యెను. అందుకు అల్లాహ్ ఇట్లు ఏర్పాట్లు చేసెను. వారి కలయిక, మిత్రుత్వము ముస్లిములతో అధికమయ్యెను. విగ్రహారాధకులు, అన్యారాధాకులతో బదులు సత్యప్రేమికులతో వారి సంబంధములు అధికమయ్యెను. విగ్రహారాధనాలయాల కంటే మస్జిదులు, పండుగస్థలాలలో ఎక్కువ ఆసక్తి పొందిరి. మందిరములు, విగ్రహారాధనాలయలలో మోగే గడియారముల బదులు అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ అను పిలుపుతో వణుకు పుట్టేది. ఆ రోజులలోనే సూర్య,చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయినప్పుడు ఇక అంతిమ కాలపు మహ్దిని అన్వేషించవలెనని తమ ఉపాధ్యాయుడు మౌల్వీ జమాలుద్దీన్ గారు అన్నట్లు వీరువినిరి. ఈ శుభవార్త విని అంతిమ కాలపు మహ్ది అన్వేషణలో రాత్రులు జాగారము చేసేవారు, పగలు పిచ్చివాని వలె అడవులలోకి వెళ్లి ఆ ఉనికిని పొందుటకు అల్లాహ్ ఆస్థానములో వేడుకొనేవారు. ఈ స్థితి పిచ్చితనము వరకు చేరి ప్రమాదకరమయ్యెను. తుదకు సమాజములో కూర్చునే బదులు జనావాసము లేని ప్రాంతములలో, అడవులలోకి వెళ్లి సమయము గడిపేవారు.

عاشقی کی ہے علامت گریہ و دامانِ دشت    کیا مبارک آنکھ جو تیرے لئے ہو اشکبار

అనగా విలపించుట, ముళ్లులు యదకు కుచ్చుకొనుట ప్రేము చిహ్నాము. నీ కొరకు కారిన నేత్రము ఎంత శుభకరమైనది.

ఈ అనిశ్చితి కొనసాగుచుండగానే ఒక ముస్లిం మిత్రుడు డా॥ సయ్యద్ షబ్బీర్ హైదర్ గారితో సంబంధములు ఏర్పడెను. వీరు హజ్రత్ సయ్యద్ మీర్ హామిద్ షాహ్ రజియల్లాహు అన్హు గారి బంధువులు. ఈ సంబంధములు పెరిగినవి. తుదకు వారికి ఇస్లాం పట్ల పూర్తి నమ్మకము కలిగినది. కొన్ని సత్యస్వప్నములు వారి విశ్వాసమును మరింత దృఢపరచెను. వారి ఈ విశ్వాస పరిస్థితిని చూసి ముస్లిం మిత్రులతో సంబంధములు, ఉత్తర ప్రత్యుత్తరాలను నిలిపివేయాలని తల్లిదండ్రులు గట్టిగా ఆదేశించిరి. కాని ఒక రోజు ఈ ప్రాపంచిక బంధముల గొలుసులన్నిటిని తెంచుకొని సియాల్కోట్ చేరుకొనిరి. ఆ తర్వాత అక్టోబర్ 1985 తేదీన శుక్రవారము రోజున పవిత్ర పుణ్య క్షేత్రము ఖాదియాన్ చేరుకొనిరి. వారి హృదయములో అల్లాహ్ నాటిన విశ్వాస బీజమును పోషించుచు అందమైన మొక్కగా తీర్చిదిద్దెను. ఇప్పుడు దానిని వీచుచున్న, వేడి గాలితో సురక్షితముగా వుంచుటకు అహ్మద్ తోటకు చేర్చెను.

ఇక్కడ వారి నిద్ర, జాగారము, కూర్చొనుట, నిలబడుట, జీవించుట, మరణించుట అన్ని అల్లాహ్ కొరకే అయ్యెను. వారు స్వర్గ స్వరూపమైన ఖాదియాన్ వాతావరణములో ఎంతో సంతోషముతో వుండసాగిరి. ఈ మధ్య వారొక స్వప్నము చూసిరి. ఒక పొడగాటి సర్పము వారి వైపు వచ్చెను. హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ రజియల్లాహు అన్హు కర్రతో దానినొకసారి కొట్టిరి. కాని ఆ సర్పము తప్పించుకొని ముందు వెళ్లిపోయెను. అనంతరం వారి శరీరమును ఆవహించుకొనెను. ఈ భయపెట్టు స్వప్నము ఈ విధముగా కార్యరూపం దాల్చినది. వారి తండ్రి విచారించుచు ఖాదియాన్ చేరుకొనిరి. కొంత కాలము కొరకు వారిని ఇంటికి తీసుకెళ్ళుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అనుమతి తీసుకొనిరి. హుజూర్ నిరాకరించగా దేవుని నామముతో ఈ బాలునిని ఇబ్బంది పెట్టను, వారం రెండు వారముల తర్వాత సురక్షితముగా ఖాదియాన్ తీసుకొత్తునని ఒక వ్రాత పూర్వక ఒప్పందము వ్రాసిచ్చిరి. హుజూర్ సమంజసముగా భావించినచో వీరి స్థితిగతులు తెలియుటకు హజ్రత్ భాయి అబ్దుర్రహీమ్ గారిని కూడ వెంట పంపడం మంచిదని హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ రజియల్లాహు అన్హు గారు సలహా వేడుకొనిరి. ఇది విని హుజూర్ అలైహిస్సలాం ముఖము ఎర్రబారెను. తర్వాత ఒక గాంభీర్యము, వైభవముతో కూడిన ధ్వనిలో 'మాకు నామమాత్రపు ముస్లిములు అవసరం లేదు, మన వాడైనచో వచ్చున'ని అనిరి. ఇప్పుడు ఎవరు మాట్లాడుటకు సాహసించలేదు. వాతావరణములో మౌనము ఆవహించెను. తుదకు తండ్రితో తమ గ్రామము డజ్కోట్ చేరుకొనిరి. కాని చేరుకోగానే తీవ్రముగా హింసించడం మొదలు పెట్టిరి. ఈ బాధల, కష్టముల పరంపర మాటలు, దూషణల వరకే పరిమితం కాక చేతులతో కొట్టే, కాళ్ళతో తన్నే వరకు చేరినది. అనంతరం పెరుగుతూ కర్రలు, కట్టెలు, గొడ్డళ్ల గాయాల వరకు చేరినది. కాని వారి స్థిరత్వములో ఎలాంటి తేడా రాలేదు. తుదకు వారి తల్లిదండ్రులు ఇట్లనిరి.

"ఇదేమిటి దేవునికే తెలుసు. చంపినా చావడు, కోసినా కోయబడడు"

عشق است کہ بر خاک مذلّت غلطاند    عشق است کہ بر آتش سوزاں بنشاند

کس بہر کسے، سر ندہد جاں نفشاند    عشق است کہ ایں کار بصد صدق کناند

అనగా తతను తాను మట్టిలో కలుపుట ప్రేమ. అగ్ని రవ్వలలో పరుండుట ప్రేమ. ఒకడు మరొకడికి ప్రాణమివ్వడు. వంద శాతం ఈ పనులను ప్రేమ కొరకు మాత్రమే చెయ్యబడును.

తుదకు అల్లాహ్ వారి పరిస్థితిపై కరుణించి 8, 9 నెలల తర్వాత ఈ అష్టకష్టముల పరంపర నుండి విముక్తి కల్పించుటకు నిర్ణయించెను. దీనికి కారణములు ఇట్లు వెలువడెను. వారి తల్లిదండ్రులు నారువాల్ నుండి ఒక బంధువును తీసుకరావడానికి వారిని పంపిరి. ఇతర బంధువులు పంపకూడదని వ్యతిరేకించిరి. కాని చిట్టి వారి పేరున వెలువడినందున ఇంటి నుండి వారినే పంపబడెను. కాని వారు నారువాల్ వెళ్లే బదులు నేరుగా ఖాదియాన్ వైపు పయనించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సేవలో వారు హాజరైనప్పుడు వారు అలైహిస్సలాం ఇట్లనిరి.

"మీరు వచ్చినారు, చాలా మంచిది. మీ తండ్రి వాగ్దానమును నిలబెట్టుకోలేదు. మిమ్ములను ఆపుకొని బాధించిరి. కాని అల్లాహ్ మిమ్ములను స్థిరత్వముపై నిలిపెను. సఫలము చేసెను. విశ్వాసుడు మాటను నిలబెట్టుకొనువాడు, విశ్వసనీయుడు".

ఖాదియాన్ వచ్చిన తర్వాత కూడ వారికి వ్యతిరేకముగా అనేక కుట్రలు, ప్రణాళికలు రచించబడినవి. కాని శత్రువు ప్రతి దాడి నుండి అల్లాహ్ వారిని రక్షించెను. దృఢమైన వారి విశ్వాసమును తాకి ప్రతి తుఫాను, గాలి దిశ మారిపోయినది. తుదకు తల్లిదండ్రులు కూడ ఈ విషయమును పూర్తిగా అంగీకరించిరి.

సభికులారా! వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రేమలో ఎంతో లీనమై యుండిరి. చిన్న చిన్న సేవకు కూడ అనుక్షణం సిద్ధముగా నుండేవారు. హుజూర్ అదేశము వలన ఖాదియాన్ నుండి ప్రస్థానము చేసి 1903లో రాజ్‌పూతానా వెళ్లిపోయిరి. అక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఏర్పడిన దూరము భరించలేనంత వరకు చేరినప్పుడు ఉత్తరములో తమ స్థితిగతులను వ్రాసేవారు. దానికి బదులుగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వ్రాసే వారు. మియా అబ్దుర్రహ్మాన్ మా సంతోషము కోరినచో అక్కడే వుండుము. హుజూర్ సంతోషము కొరకు సుమారు 4 సంవత్సరములు వారక్కడే యుండిరి. తర్వాత ఒక పులి దాడిలో వారు గాయపడిరి. అయినను పులిని కాల్చి చంపిరి. వారి తల్లి ఈ విషయము విని స్పృహ కోల్పోయిరి. వారిని సంతృప్తి పరచుచు బాధ పడకుము, పులుల పిల్లలే పులులను ఎదురింతురు. అ తర్వాత హుజూర్ అలైహిస్సలాం అనుమతితో వారు ఖాదియాన్ వచ్చిరి. డిశంబర్ 1907 నుండి 26 మే 1908 వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సేవలో విలువైన సేవలందించు అనుగ్రహము వారు పొందిరి. హుజూర్ అలైహిస్సలాం తుది ప్రయాణములో వారి వెంట లాహోర్ పోవు అనుగ్రహము పొందిరి. 25-26 మే మధ్య రాత్రి హజ్రత్

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఆత్మ తమ ప్రియమైన అల్లాహ్‌తో కలిసేందుకు తహతహలాడుచుండెను. ఆ సమయమున కూడ వారు అక్కడే యుండి, వారికి సేవ చేయు భాగ్యము కలిగినది. తుది శ్వాస వరకు హుజూర్ అలైహిస్సలాం పవిత్ర శరీరమును వొత్తుచుండిరి.

గౌ॥ శ్రోతలారా! ప్రథమ ఖిలాఫత్, ద్వితీయ ఖిలాఫత్ హయాంలో అనేక సేవలందించు భాగ్యము పొందిరి. వారి జ్ఞాపక శక్తి, పరిశీలన సామర్థ్యము చాలా యుండెను. వారు గొప్ప సాహిత్యకారులు. తమ జ్ఞాపకాలను, సంఘటనలను తరచు జమాఅత్ పత్రికలలో వ్రాసేవారు. ఈ విధముగా కలము ద్వారా యుద్ధము చేసిరి. వారి గొప్ప వ్యాసములు ఉదా॥ ఒక పవిత్ర దైవ ఉనికి, ద్వితీయ ఖిలాఫత్ సత్యము, గొప్పతనము, భాధాతప్త పిలుపు, దైవానుగ్రహము వివిధ సమయములలో ముద్రించబడినవి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు అనేక పాఠములను లేఖకులు వ్రాసేవారు. వారిలో వారి పేరు ప్రథమ స్థానంలో యుండెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) అనేక ప్రయాణములు ఉదా॥ షిమ్లా, సర్‌హింద్, సన్నోర్, పట్యాలా, కశ్మీర్, డల్హౌజీ, మాలియర్‌కోట్ల, సింధ్ మొ॥ వాటిలో వెంట యుండే అనుగ్రహము పొందిరి. షుద్ధీ ఉద్యమము సందర్భమున మల్కానా ప్రాంతములో విలువైన సేవలందించిరి. వారి నివేదికలను సురక్షితముగా వుంచవలెనని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఉపదేశించిరి. యూరప్ ప్రయాణములో కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) వెంట ప్రయాణించి అనేక పనులున్నను ఈ అతి గొప్ప ప్రయాణములోని సంఘటనలను ఎంతో వివరముగా వ్రాసి అల్‌ఫజల్‌కు పంపుచుండిరి. అవిప్పుడు తన విలువ, ప్రాధాన్యత వలన పుస్తక రూపంలో ప్రచురితమైనవి. దేశ విభజన తర్వాత వారు ఖాదియాన్‌లోనే దర్వేషాన జీవితము గడిపిరి. డిశంబర్ 1960లో ఖాదియాన్ నుండి రబ్వా వచ్చిరి. వార్షిక బహిరంగ సభ తర్వాత కరాచి వెళ్ళుచు 5 జనవరి 1961 తేదీన ఖానేవాల్ అను ప్రాంతములో మృతి చెందిరి. వారి భౌతిక కాయము మొదట రబ్వా తీసుకొచ్చిరి. ఖమ్రుల్ అన్బియా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహు అన్హు వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. అనంతరం భౌతిక కాయము ఖాదియాన్ తీసుకరాబడెను. బహిష్తి మఖ్బరహ్ ఖాదియాన్‌లో తమ ప్రియమైన యజమాని సమీపంలో సమాధి చేయబడిరి. ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనము మరో సారి పూర్తి అయ్యేను.

"ہمارا ہے تو واپس آ جائے گا" మా వాడు అయినచో తిరిగి వచ్చును.

వాస్తవానికి వారి పూర్తి జీవిత కేంద్ర బిందువు ఈ వాక్యమే. వారు తమ గురువుకు నిజమైన ప్రేమికులైయుండిరి. ఈ ప్రేమెంత గొప్పగా వారిలో నాటుకుపోయినదనగా వారెక్కడికి పోయినా తిరిగి తమ ప్రియుని వద్దకు చేరిరి.

గౌ॥ సభికులారా! అనుచరులలోని ఈ రెండు సంఘటనలు చాలా బాధాకర, విశ్వాసపూరితమైనవి. వారి జీవితము మనకు నిజమైన ప్రియుడైన అల్లాహ్ ప్రేమ, ఆప్యాయత, సామీప్యము, అనురాగమును పొందుటకు సర్వ వసతులు, విశ్రాంతి, ధన, సామాగ్రిని త్యాగము చేయుటకు వెనుకాడకూడదను పాఠము నేర్పును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బానిసత్వములో సంపూర్ణ విధేయత, ప్రేమలో లీనము కావలెను. నిస్సందేహముగా రోజు ఎందరో ప్రజలు మరణింతురు, అంతమగుదురు. కాని ప్రియుల పాదములలో మరణించే ప్రేమికులు ఎన్నడు మరణించరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

جو مر گئے اُن ہی کے نصیبوں میں ہے حیات — اس راہ میں زندگی نہیں ملتی بجز ممات

అనగా చనిపోయినవారికే జీవితము లభించును. ఈ మార్గములో మరణించనిదే జీవితము లభించదు.

اللھم صل علی محمد و علی آل محمد و بارک وسلم انک حمید مجید

☆☆☆

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి. సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పాటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఏప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పూర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వఛనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి. **(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 2. Thursday, 16 Nov 2017 Issue No. 46**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల జీవిత చరిత్ర

## ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్

**ఉపన్యాసకులు:** అస్ఫన్డ్ యార్ మునీబ్ **(చివరి భాగం)**

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

عشق ہے جس سے ہوں طے یہ سارے جنگل پُرخطر عشق ہے جو سر جھکا دے زیرِ تیغِ آبدار

అనగా ప్రమాదకర వనములు ప్రేమతో దాటబడును. నీటి ఖడ్గము ముందు కూడ తల వంచే టట్లు చేయును ప్రేమ.

వారి అన్వేషణ స్వచ్ఛమైనందున అల్లాహ్ వారి నిజమైన అన్వేషణను వృధా కానివ్వలేదు. తుదకు ప్రవక్తల నాయకుల పవిత్ర పాదముల వద్దకు చేర్చెను. వారు కూడ ఎంత విశ్వసనీయతతో శ్రమించిరనగా ప్రగతి చెందుచు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబములో పరిగణించబడిరి.

గౌ॥ సభికులారా!

سَلْمَانُ مِنَّا اَھْلَ الْبَیْتِ బిరుదు పొందు ఈ పవిత్ర వ్యక్తి భుజముపై హస్తము వాల్చి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం وَآخَرِينَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوا بِهِمْ (అల్‌జుమా:4) విశ్లేషణలో ఇట్లనిరి. لَوْ كَانَ الْإِيمَانُ مُعَلَّقًا بِالثُّرَيَّا لَنَالَهُ رَجُلٌ مِّنْ هٰؤُلَاءِ (బుఖారి కితాబుత్తఫ్సీర్) విశ్వాసము తోక చుక్కకు చేరుకున్నను వీరిలో ఒక పారసీయుడైన పురుషుడు దానిని తిరిగి తెచ్చును.

ఈ భవిష్యవాణి ప్రకారము ఈ ఖాదియాన్ పుణ్య భూమిలో అవతరించిన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలామే విశ్వాసమును తోక చుక్క నుండి తీసుకొచ్చిన ఆ మహా పురుషుడు. మార్గభ్రష్టులైన వారిని మరల పవిత్ర క్షేత్రమునకు చేర్చిరి. సత్య సూర్యుడై ప్రభవించిరి. అంధకారములో నున్న హృదయములను కాంతివంతము చేసిరి. వారు తమ కవిత్వములో ఇట్లనిరి.

مسیحِ وقت اب دنیا میں آیا خدا نے عہد کا دن ہے دکھایا
مبارک وہ جو ایمان لایا صحابہ سے ملا جب مجھ کو پایا
وہی مے اُن کو ساقی نے پلادی فسبحان الذی اخزی الاعادی

అనగా వర్తమాన మసీహ్ ప్రపంచములో అవతరించెను. ప్రతిజ్ఞ దినమును అల్లాహ్ చూపెను. విశ్వసించిన వానికి శుభాకాంక్షలు, నన్ను పొందిన వాడు అనుచరులతో కలిసెను. త్రాగించే వాడు వారికి అదే పానీయము త్రాగించెను. నా శత్రువులను అవమానానికి గురి చేసిన వాడు పవిత్రుడు.

వారింకా ఇట్లనిరి.

"మన జమాఅత్ పుట్టించబడిన కాలములో అనేక కారణాల వలన ఈ జమాఅత్ అనుచరులు రిజ్వానుల్లాహ్ అన్‌హుమ్‌ను పోలియున్నది. అనుచరులు చూచినట్లు వారు అనేక సంకేతములను చూచున్నారు. అనుచరుల వలె వారు దైవ చిహ్నములు, తాజా సంకేతములతో కాంతి, నమ్మకము పొందుచున్నారు. వారు అల్లాహ్ మార్గములో అవమానము, అవహేళన, నిందలు, వివిధ ఇబ్బందులు, దూషణలు, బహిష్కరణల బాధను అనుచరులు భరించినట్లు భరించుచున్నారు. వారు దేవుని స్పష్టమైన సంకేతములు, ఆకాశ సహాయముల, వివేక బోధతో పవిత్ర జీవితము అనుచరులు పొందినట్లు పొందుచున్నారు. అనుచరులు రజియల్లాహు అన్‌హుమ్ వలె ప్రార్థనలో విలపించేవారు, సాష్టాంగ స్థలములను కన్నీటితో తడిపే వారు వారిలో అనేకులున్నారు. వారిలో అనేకులకు సత్య స్వప్నములు వచ్చును. అనుచరులు రజియల్లాహు అన్‌హుమ్ సత్కరించబడినట్లు దైవవాణితో సత్కరించబడుచున్నారు. అనుచరులు రజియల్లాహు అన్‌హుమ్ వినియోగించినట్లే తమ కష్టముతో సంపాదించిన ధనమును కేవలము దేవుని ప్రీతి కొరకు మా సంస్థలో వినియోగించేవారు వారిలో అనేకులున్నారు. అనుచరులు రజియల్లాహు అన్‌హుమ్ జీవితము వలె మరణమును గుర్తుంచుకొనువారు, మృదు స్వభావికులు, నిజమైన నిష్ఠాపరులు వారిలో అనేకులను మీరు పొందెదరు. వారు దేవుని పక్షము. వారిని దేవుడే రక్షించుచున్నాడు. రోజు రోజుకు వారి హృదయాలను పవిత్రము చేయుచున్నాడు. వారి హృదయములను విశ్వాస వివేకములతో నింపుచున్నాడు. అనుచరులను ఆకర్షించినట్లు ఆకాశ సంకేతములతో తన వైపు ఆకర్షించుచున్నాడు". **(అయ్యాముస్సులహ్:71)**

గౌ॥ సభికులారా! హజ్రత్ సల్మాన్ ఫార్సి రజియల్లాహు అన్‌హుతో చాలా వరకు పోలిక కలిగిన ఒక పవిత్ర వ్యక్తి హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ సాహబ్ ఖాదియానీ రజియల్లాహు అన్‌హు అంతిమ కాలపు ఈ పవిత్ర పక్షమునకు చెందినవారే. హిందు ధర్మమునకు చెందిన వీరి పేరు హరీష్ చందర్ మోహియాల్. వారు 1 జనవరి 1879 తేదీన కంజ్‌రూడ్ దత్తాం, తాల్లుకా షకర్ గఢ్, జిల్లా గుర్దాస్‌పూర్, ప్రస్తుతము జిల్లా నారువాల్‌లో జన్మించిరి. బాల్యములోనే తమ అమ్మమ్మ వద్దకు ముఠాచక్, తాల్లుకా ఫాలియా వెళ్ళిపోయిరి. ఒక సుదీర్ఘ కాలము అక్కడే యుండిరి. అల్లాహ్ గుప్త వివేకముల వలన హిందువు అయినను ఒక ముస్లిం స్త్రీ మర్యమ్ సంకలో పవిత్ర ఖుర్‌ఆన్ వినుచు పెద్ద పెరిగే అవకాశము వారికి లభించెను. ఈ విధముగా ఆరంభములో అల్లాహ్ తన అంతిమ శాసనముతో వీరికి పరిచయం కలిగించెను. కొంత వయసు పెరిగినప్పుడు తమ తల్లితో కలిసి పాక్‌పతన్ వెళ్లిపోయిరి. అక్కడొక విచిత్ర సంఘటన సంభవించెను. వీధిలోని కొందరు స్త్రీలతో కలిసి వారి తల్లి హజ్రత్ బాబా ఫరీదుద్దీన్ షకర్ గంజ్ ఆశ్రమానికి పోయిరి. అక్కడ నీలపు రంగు రుమాలు కట్టుకొని తెల్లటి కేశములు గల ఒక మహాపురుషుడు వారి తల్లితో ఇట్లనెను. కుమార్తె! ఈ బాలుడు మా వాడు, సంతోషముతో మాకిచ్చుటయే మంచిది. మీకు ఉపయోగపడని ఒక వస్తువు ఇతని నుదుట నున్నది. ఒప్పుకొనినచో మేలు జరుగును. లేనిచో బాధపడాల్సి వచ్చును".

ఇది విని వారి తల్లి పార్వతి దేవి గారు పరుగెత్తుకుంటు ఆశ్రమము నుండి ఇంటికి చేరుకొనిరి. ఆ తర్వాత వారి తండ్రి గురాన్‌దత్త గారు

( 10 వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz